(47) అభాగ్యము

క॥ పెక్కండ్రు గూడి యిమ్ములు, నొక్కనిఁ జంపుట యధర్మ * మొకఁడొకఁ డని నె
ల్లిద్దఱును బెద్దయెలుఁగున, నక్కజముగ భూతసంచ * యంబులు వలికెన్. ౧

ఆ॥ మహితశాస్త్రకలిత * మార్గంబు విడిచి ని, జేచ్ఛఁ బగఱ గెలువ * నిచ్ఛఁ దిరుగు
వాని నయ్యధర్మ * వర్ధన కార్యమ, యెవ్విధమునఁ దెలుచు * నింత నిజము. ౨

(48) విద్య.

క॥ గురుశుశ్రూష యొనర్చుచుఁ, బరమ క్లేశమునఁ జేసి * పడసిన విద్యల్
స్ఫురియించుఁ గాక గురుముఖ, విరహితముగఁ బడసినవియు * వెలయునె యెందున్.

(49) శరీరము.

క॥ చచ్చిన మతి గెల్వఁ గొనన్, వచ్చునె తనయొడలు గలుగ * వైరుల గెలువన్
వచ్చుం దఱి వచ్చిన నది, మెచ్చు జయార్థులకు మనద * మితరిధ్వంసీ. ౧

(50) యుద్ధము.

క॥ తమకు బలం బెక్కునతఱి, సముచిత మగు విగ్రహంబు * శత్రుల కత్యా
హము మీఱినపుడు గర్తవ్యము సంధి యనంగ వింటి * మార్యులచేతన్. ౧

ఉ॥ రాజులు భక్తిఁ గొల్వఁగ ధ * రావలయం బఖిలంబు దర్పవి
భ్రాజితశక్తి నేలి యను * రక్తులఁ బ్రోచుచు శత్రుకోటికి
స్తేజము దప్పఁ జేయుచు న * నింద్యపరాక్రమలీల నెన్న నా
కాజియె కాక యొక్కనిద * యం గమరాజ్యసుఖంబు లేటికిన్. ౨

(51) గుణములు.

క॥ జపమును దానము యజ్ఞముఁ, దపమును గర్తృజనచిత్త * దళలను సత్త్వ
వ్యాపహితము లగుట నడచుం, బ్రిపథంబుల సాత్త్వికపుగ * తియ మే లెందున్. ౧

తే॥ సత్త్వబోధనకంటెఁ బ్ర * శస్తమైన, కృత్య మరయంగ లే దంద్రు * నిత్యవస్తు
సమ్యగధిగమసిద్ధికి * సంయమీంద్ర, సిద్ధు లాగమతంత్ర ప్ర * సిద్ధులార. ౨

చ॥ బలమున శౌర్యమున్ మదము * భాగ్యవమున్ సుఖదుఃఖభాగితా
కలనముఁ గెల్చి సేతయును * గాంతయు నొల్లమియుం బ్రశాంతముం
గలవాను వీక్షయయున్ బహుబు * తల్పసుఖోషలఁ గామినీజనం
బులయెడ గాఢరాగతయు * భోగము [illegible]

తే॥ సత్త్వమడఁగినచోఁ దమ* శ్చరణ మొసఁగు, లోభశోకభయవ్యామోహా*ద్రోహభయములు
దక్ప్రతిదురాత్మసమాధ్యపా*పకృతికోప; శౌర్యమాత్సర్యములుదమ*స్సంభవములు.

—(*)—

(52) ధ్యానము.

క॥ విను మొకయించుక సేపై, నను నారాయణునిఁ దలఁచి*నను సుగతిఁ గనుఁ
మనుజుఁ డనిన మది నెప్పుడు, నునిచిన యాతనికి బ్రాలె * యుత్తమధిషణా. ౧

క॥ ప్రణుతి యగున మోంకారా, యణాయ యనునక్షరాలి * నంతప్రాప్తి
క్షణమున జిహ్వాపుఁ దెచ్చినఁ, బ్రణవార్థం బైనపదముఁ * బడయుదురు నరుల్. ౨

క॥ నారాయణపదవాచ్యం, బౌరయ బ్రహ్మంబు దాని * ననిశము వినియున్
సారమతిం దలఁచియు నిం, పారఁగఁ బొగడియు రమించు * టతులహిత మగున్.

తే॥ విందు నారాయణపరాయ*ణుండు పాత, కముల గెలిచి వెలుంగుఁ జే*కాదు తన్ను
నాశ్రయించినవారికి * నతుల మైన, వెలుఁగు నొసఁగంగఁ జాలుట * వేధచేత.

—:•:—

(53) రాజు, రాజధర్మములు.

క॥ కులముఁ గలవాఁడు శౌర్యముఁ, గలవాఁడును నధికసేనఁ*గలవాఁడును భూ
తలమున రాజను నామము, విలసిల్లఁగఁ దాల్చు మూఁడు * విధములఁ బేర్మిన్. ౧

క॥ గుఱుకొని కార్యాకార్యము, లెఱుఁగఁగ దుశ్చరితుఁడై య*హితుఁ డగు నేనిన్
మఱవక గురు నైనను జను, లెఱుఁగఁగ శాసించునది మ*హీశుఁడు బుద్ధిన్. ౨

క॥ ధీరమతియుతులతోడ వి, చారము సేయుఁ దిమును వి * చారితపూర్వ
ప్రారంభ మైనకార్యము, పారము బొందును విఘాత * పదదూరంబై. 3

క॥ జనపాలుఁడు మృదుకర్మం, బున నైనను గ్రూరకర్మ * మున నైనను నే
ర్పున నుద్ధరించునది ప, న్నసపాయతఁ బొందఁ జేయు * నది కర్మంబుల్. ౪

క॥ అమలినమతి నాత్మచ్ఛి, ద్రము లన్య లెఱుంగ కుండఁ* దా నన్యచ్ఛి
ద్రము లిమ్ముగ నెఱుఁగుచు దే, శముఁ గాలము నెఱిఁగి మిత్ర*సంపన్నుండై. ౫

క॥ బలహీనులైనచో శ, త్రులఁ జెఱుచుట నీతి యధిక * దోర్వీర్యమహా
ద్బలు లైనవారిఁ జెఱుపఁగ, నలవియె యశేషసాధ్య * లగుదురె మీఁదన్. ౬

క॥ అలయక పరాత్మకృత్యం, బులు పతి యెఱుఁగునది దూత * ముఖమునఁ బరభూ
ములవృత్తాంతము లెఱుఁగఁగఁ, బలుమఱుఁ బుచ్చునది వివిధ * పోషణపరతన్.

క॥ నానావిహారశైలా, ద్యానసభాతీర్థదేవ * తాగృహమృగయా
స్థానముల కరుగునెడ మను, మానుగ శోధింప వలయు * మానవపతికిన్. ౭

తే॥ వీరు నమ్మంగఁ దగుదురు * వీరు నమ్మఁ, దగరు నాఁగను వలనడు*తత్త్వబుద్ధి
నెవ్వరిని విశ్వసింపక * యెల్లప్రొద్దు, నాత్మరక్షాపరుం డగు*నది విధంబు. ౯

ఉ॥ ఇమ్మగ నాత్మరక్షవిధి * యిందువిధంబున మంత్రిరక్ష యు
త్నమ్మునఁ జేయఁగావలయుఁ * దత్పరరక్షణశక్తి నెల్లకా
ర్యమ్ములు సిద్ధిఁబొందుఁ బర * మార్థము మంత్రవిభేద మైనగా
ర్యమ్ములు నిర్వహింపఁగ బృ*హస్పతికైనను నేరఁ బోలునే. ౧౦

క॥ కడు నలుకయుఁ గార్శ్యము గో, ర్పడ వెతఁగించుటది వాని * ఫలకాలమునం
బిడుగును గాడ్పును జనులకుఁ, బడుటయు వీచుటయు నెఱుక*పడియెడు భంగిన్.

క॥ తతి యగునంతకు రిపుఁ దన, యుఱకడఁ బెట్టికొని యుండు*నది పతి యగుడుం
జెఱచునది కాలమీఁదను, వఱలఁగ మృద్ఘటము నెత్తి*వైచినభంగిన్. ౧౨

చ॥ తడయక సామభేదముల * దానములన్ దగ తోడనమ్మఁగా
నొడివియు సత్య మిచ్చియుఁ జ * నున్ జనబాధ కృతాపరాధులం
గడఁగి వధింపఁగా ననుట * కావ్యమతం బిది గాన నెట్టులుం
గడుకొని శత్రులం జెఱుపఁ * గాంచుట కార్యము రాజనీతిమై. ౧౩

క॥ అనఘుల శాస్త్రవిధిజ్ఞుల, ననురక్తులఁ బితృపితామ * హక్రమమున వ
చ్చినవిప్రుల మంత్రులఁగా, నొనరించితె కార్యసంప్ర.* యోగముపొందెన్. ౧౪

క॥ రాజునకుఁ జయమూలము, రాజితమంత్రంబు సుస్థి * రంబుగ దానిన్
రాజాన్వయ రక్షింతె ధ, రాజనులకుఁ గర్ణగోచ * రము గా కుండన్ ౧౫

క॥ ధీరుఁడు ధర్మాధర్మవి, శారదుఁడు బహుశ్రుతుండు * సముచిత్తుఁడు వా
ణీరమణీశ్రితవదనస, రోరుహుఁ డనఁ జనునె నీ పు * రోహితుఁ డధిపా. ౧౬

క॥ నానాధికరణవిజయ మ, హానిపుణు లవార్యవీర్య * లనఁ దగువారిన్
సేనాధ్యక్షులఁ జేసితె, నీనమ్మినవారి మాన * నీయుల హితులన్. ౧౭

చ॥ కడుఁ జవవాఁడు నై పురుష * కారియు దక్షుఁడు నైనమంత్రి నెం
పడరఁగ రాజపుత్రుల మ * హాధనవంతులఁ జేపి వారితో
నొడఁబడి పక్ష మేర్పడఁగ * నుండఁడుగా ధన మెట్టివారికిం
గడుకొని చేయ కుండునె జ * గన్నుత గర్వము దుర్విమోహముల్. ౧౮

క॥ క్షితినాథ శాస్త్రదృష్టి, ప్రతిభను దివ్యాంతరిక్ష * భౌమోత్పాత
ప్రతికారు లగుచు సమ్మతి, నితు లయి వర్తింతురయ్య * నీదైవజ్ఞుల్. ౧౯

క॥ అనిశము సేవింతురె ని, న్ననఘా యష్టాంగ మైన * యాయుర్వేదం
బున దక్షు లైనవైద్యులు, ఘనముగ ననురక్తులై జ * గద్ధితబుద్ధిన్. ౨౦

క॥ సారమతిఁ జేసి మానస, శారీరరుజావళులకు * జతనంబుఁ బ్రతీ
కారములు సేయుచుండుఁడ, యారసి వృద్ధోపసేవ * సామధసేవన్. ౨౧

క॥ ఉపధాశుద్ధులఁ జూచి, వ్యపగతబుద్ధుల వినీతి * వర్తుల సములన్
సుపరీక్షు నియోగించితె, నిపుణుల నర్థార్జనాది * నృపకార్యములన్. ౨౨

ఉ॥ ఉత్తమమధ్యమాధమని * యోగ్యత బుద్ధి నెఱింగి వారి న
య్యుత్తమమధ్యమాధమని * యోగములన్ నియమించితే నరేం
ద్రోత్తమ భృత్యకోటికి న * నూనముగాఁ దగుజీవితంబు లా
యత్తము సేసి యిత్తెదయ * నయ్యయికాలము దప్పకుండఁగన్. ౨౩

క॥ తమతమకనియెడుతఱి జీ, తము గానక నవయుభటుల * దౌర్గత్యవిషా
దము తేలినవాని కవ, శ్యము నెగ్గొనరించు నతఁడు * శ్రమం బైనన్. ౨౪

ఆ॥ పరులవలన బాధ * వొరయ కుండఁగ సాధు, జనులధనము గాచు * జననిభుండు
గరుణ దప్పి తాన * హరియించువాఁ డగు, నేని సాధులోక * మేమిసేయు ౨౫

క॥ వలయునమాత్యులఁ జుట్టం, బులు మూలబలంబు రాజ * పుత్త్రిలు విద్వాం
సులు బలసి యుండ నిచ్చలుఁ గొలు వుండుదె లోక మెల్లఁ * గొనియాడంగన్

క॥ పరికించుచు బాహ్యార్థ్యం, తరజనములవలన సంత * తము నిజరక్షా
పరుఁడ వయి పరమహీశుల, చరితము శిక్షింతె నిపుణ * చరనేత్రములన్. ౨౭

క॥ వెలయఁగ విద్వజ్జనము, ఖ్యులతోడ నశేషధర్మ * కుశలుఁడ వయి యి
మ్ముల లోకవ్యవహార, మ్ములు దయఁ బరికింతె నిత్య * మును సమబుద్ధిన్. ౨౮

క॥ కులభృత్యులైనసద్భట, త్యులకును సత్కార మర్థి * తోఁ జేయుదె వా
రలు నీప్రస్తవమున, ని మ్ములఁ గృతము దలంచి ప్రాణ * ములు విడుతు రనిన్.

క॥ అనఘా నీప్రస్తవమున, నని నీల్గినవీరభటుల * యను పోష్యుల నె
ల్లను బ్రోతె భోజనాచ్ఛా, దనముల వారలకు నెమ్మి * దఱుఁగక యుండన్.

క॥ ధనలుబ్ధుల ప్రముచ్చులఁ గూ, ర్పనివారలఁ బగఱవలని * వారల ధృతి సా
లనివారల దుర్జనులం, బనుకవుగా రాజకార్య * భారము దాల్పన్ 3౦

క॥ చోరభయవర్జితముగా, ధారుణి పాలింతె యధిక * ధనలోభమునం
జోరుల రక్షింపరుగా, వారలచే ధనముఁ గొని భ * వద్భృత్యవరుల్. 3౧

క॥ ధరణీనాథ భవద్భుజ, పరిపాలిత యైనవసుధఁ * బరిపూర్ణములై
కర మొప్పు చున్న చెఱువులు, ధరణి కవగ్రహభయంబు * దనుకక యుండన్.

క॥ హీను లగుకర్షకులకును, భూనుత ధాన్యములు బీజ * ములు మునుకొల్పన్
మానుగ శతైకవృద్ధి వ, మానముగా ఋణము లిత్తె * యుత్తమబుద్ధిన్. ౩౪

క॥ పంగుల మూకాంధుల వికలాంగుల మరి బాంధవుల ద * యం బోషించితె భయా
ర్తుం గడిఁదిశత్రుసైనను, సంగరరంగమునఁ గాతె * శరణం బనినన్. ౩౫

చ॥ బహుధనధాన్యసంగ్రహము * బాణశరాసనయోధవీరసం
గ్రహము నిరంతరాంతరుద * కంబులు ఘాసరసేంధనౌఘసం
గ్రహము ననేకయంత్రములుఁ * గల్గి యసాధ్యము లైద్విషద్భయా
వహము లనంగ నొప్పునె భ * వత్పరిరక్ష్యము లైనదుర్గముల్. ౩౬

చ॥ వదలక బుద్ధి నంతరరి * వర్గము నోర్చి జితేంద్రియుండ వై
మొదలన దేశకాలబల * ముల్ మతి దైవబలంబుఁ గల్గి భూ
విదితబలుండ వై యహిత * వీరుల నోర్వఁగ నుత్సహింతె దు
ర్మదమలినాంధచిత్తులఁ బ్ర * మత్తుల నింద్రియనిర్జితాత్ములన్. ౩౭

తే॥ కడిఁదిశత్రులపైఁ బోవఁ * గడఁగియున్న, నీకు మఱందర చనిరిపు*నృపులయందుఁ
దగిలిసామాద్యుపాయంబు*లాగినసంప్ర, యోగమునఁ జేసివర్తిల్లు*చున్నె చెపుమ.

తే॥ తగిలి నిత్యంబు నేకాంత* ధర్మశీలుఁ, దగుట యుక్తమె పురుషున* కట్టివాని
వెలయనర్థకామంబులు*విడు మఁబ్రాణ, విగతసుఖదుఃఖములు రెండు*విడుచునట్లు.

ఉ॥ శత్రుల నాజి నోర్చుటయు * సర్వభయంబులఁ బొందకుండఁగా
ధాత్రిఁ బరిగ్రహించి యుచి * తస్థితిఁ గాచుటయుం బ్రియంబుతోఁ
శాత్రుల కర్థ మీగియును * బ్రాహ్మణపూజయుఁ జువ్వె యుత్తమ
క్షత్రియధర్మముల్ సుగతి * కారణముల్ విపులార్థమూలముల్ ౪౦

తే॥ జనుల నిగ్రహానుగ్రహ * శక్తుఁ డైన, రాజుశాసనమునఁ జేసి * రవణలోద
నోలిఁ దమతమమర్యాద*లొక్కనాఁడుఁ, దప్ప నోడుదు రిమ్మహీ*తలమునందు.

తే॥ ఉత్తమక్షత్రియుం డేల*యొరుల నడిగి, వేఁడువాఁ డగుఁ దనభుజ*విక్రమమున
నన్యధనము లుపార్జించి*యర్థిజనుల, కిచ్చుఁగీర్తి దిక్కుల వెల * యించుఁ గాక.

క॥ జనులకు నెల్లను బూజ్యుఁడు, జననాయకుఁ డతనిమహిత * శాసనమున స
జ్జనులును మునులును సద్విధిఁ, జనువారలు గాని కడవఁ * జనఁగా రెప్పుడున్.

క॥ పుత్రులు పౌత్రులు భ్రాతలు, మిత్రు లనరు రాజు లాజ్ఞ * మిగిలినచోటన్
శత్రులకాఁ దమయులుకకుఁ, శాత్రము సేయుదురు నిజకు* భక్షితిపాంచేన్. ౪౫

క॥ వివేకిఁ గలిగి రక్షించుచు, ననువున దయతోడఁ జూడి * నాయతు లెల్లన్
గొలుచుచుఁ దగ నేలి పొగడొం, దినరాజున కుర్వి గాదు * ధేనువు గాదే. ౪౫

ఆ॥ వెరవు లావుఁ గలుగు * నరనాథు లింతకే, శంబు గలదు తమకుఁ * జాలు ననరు
దంౘడి బిడ్డ యన్న * దమ్ముఁడు నాకృత్తి, పోయి పోటు లాడి * పుడమిఁ గొంద్రు.

క॥ ఇంటం దెవులనఁ జచ్చుట, కంటెను పాపంబు లొండు * గలవె నృపులకున్
బంటకలను పోలికల నిది, గంట నిధానంబు గంట * గాదే మనకున్. ౪౭

క॥ తపములు దానంబులుఁ జే, సి పడయులోకంబు లెల్లఁ * జేయఁగఁ దులు భూ
మిపులకు సంగరవిద్యా, నిపుణతఁ దలఁ గడిగి పోర * నేర్చినఁ జాలున్. ౪౮

క॥ రాచూలికి నుచితం బగు, నాచారము గాదె రణము * నం దరులఁ దెగం
జూచుచుఁ దిరుగగనినడవున, నేచి యమపలోకమునకు * నేగుట తరుణీ. ౪౯

ఉ॥ క్షత్రియకాంత పుత్రకునిఁ * గాంచుట వాఁ డతిలోకవీరుఁ డై
ధాత్రిఁ బ్రసిద్ధి కెక్కుటకుఁ * దా నది గాకయు వీరపత్ని నా
నేత్రయి యెందునం బ్రణుతి * కెక్కినవీవు తనూజుశౌర్యమున్
శత్రువధోత్సవంబు విని * సంతస మందక కుందఁ బాడియే. ౫౦

క॥ తనవృద్ధియు మిత్రునివ, ర్ధనమును దత్సఖసమృద్ధి * ప్రబలుటయును శ
త్రునిదెస నిన్నియుఁ జెడుటయుఁ, ననువడ్విధములనుదన్న * నతిశుభ మొందున్. ౫౧

తే॥ ఎత్తినప్పుడు విడియుకో * నిఱికటంపుఁ, దెరువునందు నడుపుచెడి * తిరుగఁబడిన
యట్టియెడ నిద్రవోయెడు * నవసరమున, శాత్రవుల బెట్టుపైఁబడి * చంపవలయు.

తే॥ ఎవ్వ రాత్మదేహములు స * మిద్ధమైన, యస్త్రవహ్ని వేలిచిరి వా * రమరలోక
మునకుఁ జనినిర్భరాదరం * బున విలసితుఁ, డైనయమరేంద్రునకుఁ బూజ్య * లగుదు రధిప.

క॥ తఱచుగ శస్త్రాస్త్రంబులు, నాఱిగిలు దూఱినఁ జలించి * నిజధైర్యంబుల్
మఱచి తెరలి చచ్చిరి కొం, దఱు గుహ్యకగతికిఁ బోవఁ * దగుదురు వారల్. ౫౪

క॥ సమరమున నెత్తెఱంగున, సమసినను గీడు తెరువు * చన రుత్తమలో
కమునక పోదురు జనములు, ప్రముదితులై యిందు బుధులు * పౌరవముఖ్యా. ౫౫

క॥ విను నృప సమాప్తిట్టు వినా, ట్టనిరోడుశబ్దములఁ బొగడు * నాగతములు నె
ట్టన భూపాలకు నన నా, తనిఁ దగ నర్చింప కుండఁ * దగునె యొరులకున్. ౫౬

క॥ నరరూపంబునఁ బరఁగెడు, పరదేవత గాక నృపుఁడు * బాల్యుఁ దయివ న
ప్పురుషు నెడ సేమి పొమ్మని, కిరిగినదుర్మతులఁ బొంద * దే కీడధిపా ౫౭

క॥ గరదుని గృహదాహకునిం, దరహస్యవిభేదివధవి * ధాయిం బరసతీ
హారు బంధుఘాతిఁ బరధన, హారణపరునిఁ జంపి పుణ్యుఁ* డగు నృపుఁ డనఘా.

క॥ దండార్హులైనవారల, దండింపక యున్నఁ జూవ్వె * ధాత్రీవిభు వా
ఖండల సన్నిభుఁడైనఁ బ్రి, చండపుఁగిల్బిషము వొందు * జగతీనాథా ౫౯

క॥ సేవలకును సాధులకును, వేదములకుఁ దాపసులకు * వే యేల సమ
స్తాదిత్యులకు దండము, కాద బ్రదుకుఁ జేయు రాజు * గావింపంగన్ ౬౦

ఆ॥ ఉచితవండవృత్తి * నుర్వీప్రజాభిర, క్షణము నోపి చేఁత * గాక రాజ
వంశజునకు ధర్మ * వాభూసురార్థంబు, లైనకమదమాదు * లాత్మనిడుట. ౬౧

క॥ రక్ష ప్రజ గోర నిజయో, గక్షేమార్థముగ జనుసు * ఖస్థితి నడపన్
పక్షుఁ డగు రాజు నడపకు, పేక్షించినఁ బాప మొంద * దే కురుముఖ్యా ౬౨

ఆ॥ న్యాయశాస్త్రవేది * యైయింగితాకారం, చేష్ట లెఱిఁగి జనుల * శిష్టదుష్ట
తావిశేష మరసి * దండనీతి యొనర్చు, పతికి నెల్లమేలు * వడయ వచ్చు. ౬౩

క॥ అరి యాఱవపాళ్లోనుచుం, గరుణఁగలిగి ప్రజలఁ దండ్రి * గతి మధ్యస్థా
చరణంబునఁ బాలించుచుఁ, పరమపదముఁ జేర్చ విడువు * భయసంశయముల్

క॥ దురమునఁ గైదువుఁ గొని తనుఁ, బొరిగొన నేతెంచునట్టి * పురుషుని వేదాం
తరహస్యవేది నయినను, బొరిగొనినం బాతకంబు * పొందదు వత్సా ౬౪

క॥ ధరణీసురవిత్తము నప, హరింపఁగాఁ గని వధించు * నతఁడు దురితమురి
బొరయఁ డొకయించుకయు నని, నరేంద్ర చెప్పుదురు ధర్మ * నానార్థవిదుల్.

ఆ॥ ధర్మరతులు నర్థ * నిర్మాణచతురులు, లౌక్యరహితులును న * లంఘితాజ్ఞ
లును సునీతినిపుణు * లును గులజులు నగు, పరిజనములఁ బెనుపు * పతికి హితము.

తే॥ సంత తోత్సాహవంతుఁడై * శత్రుకోటి, నార్జవంబున నైన న * నార్జవమున
నైనఁ జెఱుపన వలయు న * త్యల్పుఁడైనఁ, బగతుఁ డగ్ని విషంబుల * పగిదినొంచు.

క॥ విను నృప రాజ్యామిషముం, గొనఁ బలువురచేతఁ బాఱి * గొద్దం బై యు
న్నను ధీరుఁడేమఱమి నది, దనకుం దక్కించుకొను బు * ధస్తుత్యముగన్. ౬౫

క॥ తనవారు పెద్ద సేయని, మనుజేశు నరాతిజనులు * మదిని సరకుగాఁ
గొనరది భూప్రజకొప్పదు, వినుకావునఁ బతిఁ బ్రజలు * వెఱచుట యొప్పున్.

తే॥ వాహనాసనశయ్యాని * వాసములును, భోజ్యగంధమాల్యాంబర * భూషణములు
గుప్తియును నరపతికి నౌ * క్కుడుగఁ గలయు, నమతలంపునఁ బ్రజలకు * ననుటగుణము

తే॥ లోకములు లోకధర్మంబు * లును నృపాల, రాజమూలముల్ రాజనీతిరహితమైన
ప్రజ మీనముల క్రియ నింకిన * మడుగులోని, జలచరంబుల వడుపాటు * సంభవిల్లు.

క॥ తరణిశశాంకుల తేజ, స్ఫురణము లే కున్న యట్లు * భూజనములు ని
ర్భరదురితతఁ జెడ్డ్వదురు, నరపాలక విహితపాల * నము లేకున్నన్. ౪౩

క॥ తనధన మిది యని యూఁకుడి, మనఁ బడిలేరు మాది యైన * మహిళోత్సవముల్
గొనియాడ నెవ్వరికి న, చ్చునె జనపాలుండు లేని * చో నిర్భయతన్. ౪౪

తే॥ విభుఁడు లేకున్న జనములు * సభయహృదయు, లగుచు హాహానినాదంబు * లదరఁ దల్ల
డిల్లుదురు రాజు లేమియ * యెల్లవారు, లేమి కల్మియు కల్మిని * ల్లేపహృదయ. ౪౫

క॥ యాగములును భోగములును, ద్యాగములును బహువిధముల * ధర్మము ఖమహా
భాగా నరపతిరక్షా, యోగంబునఁ జెల్లుఁ బ్రజకు * నుల్లాసముగన్. ౪౬

తే॥ బారభర్తుఁ డైకనువెల్ల * జగమునపుడు, సూర్యుఁడం చంద్రున రేంద్రుడ * కార్యకరులఁ
ఘుమమున యొద్యజముఁడునాఁ * జనునతండు, దేవతాత్మకుఁడగుటసం * దియ మెయధిప.

ఆ॥ బలము లెసఁగ నైన * బలమును గలిగి లో, గుట్టు చేటు లేని * యట్టి నృపతి
వలన మత్సరంబు * వల దాశ్రయంబుచం, దంబు పొందువడయఁ * దగు నృపాల.

ఆ॥ కుడువ నిచ్చుతఱియుఁ * గురువర క్రక్కించు, నవసరంబు వేఁగి * యరి నృపాలు
నీవు ధీరవృత్తి * నిడుఁ ద్రాటఁ బోనిమ్ము, కమ్మకపిల యనఁగఁ * గ్రమ్మ చెలువు.

తే॥ సంపదలు నాపదలు నొక్క * చందమగుట, వికృతులొందుటయు బల * వితతులందుఁ
గాంచియెల్లప్పుడు మహిత * కారియైన, బలము నెక్కుడు ప్రోవుము * భరతముఖ్య.

క॥ పరుల గెలిచి నిర్భయముగ, ధరణిఁ బ్రజం గాచు వెరవు * ధర్మపథమునం
బ్రతిపాలించిన వెలయుం, గురువర కృపపెంపు వదల * కుము ప్రజలరయుడన్. ౫౧

క॥ ధారమణుఁడు గాలమునకుఁ, గారణ మెట్లన్న ధర్మ * గతి పూర్ణత నొ
ప్పారంగ దండనీతిస, దారంభము నడపుఁ గృతయు * గాకృతి నధిపా. ౫౨

క॥ నిత్యవిధిసద్వివేకము, సత్యవ్రతశీల ధర్మ * పారజ్ఞభవ
న్మతాత్మకలితం బైనను, నిత్యంబును వృద్ధసేవ * నియతి సలుపుమీ. ౫౩

ఆ॥ నయముతోడియప్పు * నముల భండారంబుఁ, జెమటె యగ్రహార * జనులమీద
గాలిరైన నుడియఁ * గానీక యరయుదే, యనఘ పుణ్యకీర్తి * లతిశయిల్ల. ౫౪

క॥ మిత్రనరపతుల శాత్రవ, ధాత్రీశుల నెమ్మిఁ బరుసఁ * దనమున వశ్యా
ప్రాతములుగఁ జేయుదె సచ, రిత్ర యుదాసీననృపప * రీక్ష నడపుదే. ౫౫

క॥ దేవతల కతిథులకును బితృ, దేవతలకు బ్రాహ్మణులకు * దత్తోత్తర రమ్యోక్తి
యావసథ చతుర్వర్ణజ, నావలులు నిజోచితక్రి * యలఁ దగ మెచ్చుళే. ౨౬

తే॥ బాలురకును దుర్బలులకు * భామినులకు, వృద్ధులకును మనంబుల * వెఱపు లేని
యట్టిమెలఁకువ గలిగెడు * నట్లుగాఁగ, నడచుచేయాజ్ఞ పురమున * బుడమియందు.

క॥ వినుము తటి సేచి రిపు మూఁ, పున మోవఁగవలయు సమయ * ముఁగనుఁగొని క్ర
మ్మనఁ గడవ శిలాస్థలి పై, చినచాడ్పున చేర్పు మెఱయఁ * జెఱుచుటయొప్పున్.

క॥ పానము జూదము వేఁటయు, మానినియును భూపతులకు * మధురంబోద
స్థానము లగు నైనను దగ, నైనవిధము దక్కఁ దగుల * మాపద దెచ్చున్. ౨౯

క॥ విని విననివాఁడపోలెం, గని కాననివాఁడపోలెఁ * గావలయు విభుం
డోనరింపఁ దలంచినపని, కను వగునంతకు నభేద్యుఁ * డై జనులయెడన్. ౩౦

క॥ తెగఁ దీర్పక తెగ నార్పక, తెగటార్పక కడమకొంత * త్రిక్కఁగ నున్నన్
జగతీశ యప్పు నగ్నియుఁ, బగయును మఱి పెరుఁగుఁ గీడు * వాటిల్లుఁ దుదిన్.

క॥ విను చంపఁ దగినతప్పున, కనఘా చంపుటయ వలయు * నాప్తుఁడు బంధుం
డనుజుండు దనుజుఁ డనుమ, న్ననయును దుష్టునెడ రాజు * నకుఁ బాప మగున్.

తే॥ తాను మున్ను వినీతుఁ డై * తనదుమంత్రి, వరులఁబుత్రుల భృత్యుల * నరుసతోడ
వినయవంతులఁజేసిభూ * విభుఁడు ప్రజకు, రక్షణముసేయ నిహముఁ బ * రంబుఁగల్గు.

క॥ రాజు గురుఁడెల్లవారికి, రాజోత్తమ గురునియాజ్ఞ * రంజిల్లఁగఁ జే
రోజం జేసినకృత్యము, నూ జగములు రెంటియందు * శోభన మిచ్చున్. ౩౪

క॥ పురరక్షణము దృఢంబుగ, నరవర చేయంగ వలయు * నమ్మఁ గలుగుస
త్పురుషులనిడఁ దగుఁగుడుపుని, దురమొదలగు లోనిపనుల * తోడయవు లరయన్.

క॥ విను మంత్రభేదమున వ, చ్చినకీడున కనఘ శాంతి * సేయుటరిది గా
వున మంత్రులతో మంత్రా, వననియమం బొందిచెప్ప * వలయుం జామ్మా.

క॥ కోలం విమ్ము మాపుకడ రోా, ధుల కెల్లను సంధ్యవడ్డ * దూతలకుం జా
రుల సంభావింపుము రా, త్రులఁ గాంతాభోగకల్ప * రుఁడ వగుము నృపా. ౩౮

తే॥ ఏమి గ్రొత్తగఁ బుట్టిన * నించుకేని, వలనుఁదవు గాక దాని నీ * వరపి తీర్ప
మిది యెఱుంగని తెలిపి నీ * కింతవట్టు, నర్హములు గొరవక్షితి * పాగ్రగణ్య.

క॥ వ్యాయంబుతోడ విదితో, పాయంబుల నర్థముల ను * పార్జింపుము ధా
త్రాయత రాజ్యవిధూనతము, వేయుసలనెఱిగి చంపఁ * జెలుపఁగవలయున్.

క॥ పనులరయఁగ మేలుఁ గాంచిన, మనుగడ యగ్గలము సేసి * మన్నింపుము రా
జానుజ్ఞ భృత్యకోటిం, గొనియాడుము సేత పేరు * గ్రుచ్చి కొలువునన్. ౧౦౦

క॥ నీతులఁ దన భక్తిన్, నావేశము గలిగి శూరుఁ * డై యలజడికిం
దా విముఖవిపక్షబలుం, గావింపుము సైన్యవిభునిఁ * గా గురుముఖ్యా. ౧౦౧

క॥ వీటిలసప్తాంగంబులు, సారసికొని యునికి కార్య * మవనీశ సదృ
క్సారబలుఁ డైననృపుతో, గారవమున సంధి సేయఁ * గావలయుఁ దగన్.

తే॥ దైవమానుషబలములు * దఱిఁగి యుండు, నెవ్వరికి నెప్పుడప్పుడ* యొక్క మేసఁగ
వైరమతనితోఁ బాటింప* వలయుఁ జెలిమి, టప్పనముగొనఁ టర్హత్వ*మరసియపుడ.

క॥ నడపునఁ గోల్పుచ్చుఁగ వగు, నెడయు విడిచి యుండి చెలిచు*నిక్కయు నీ వే
ర్పడఁ గనుఁగొని యం దర్హము,నడపుము నిజసైన్యరక్ష*ణమున వలయుఁ జుమీ.

క॥ గ్రొగడలమనసులు విరసము, లగునట్లు దడపు రిపురాజ్య * మరసి విభిన్నం
బుగఁ జేసి కలఁచి పైకొని, జగతీవర కొనఁగ వలయు * సౌకర్యమునన్. ౧౦౫

ఆ॥ అరినృపాలుపెంపు * నాత్మీయశక్తియు, నెఱిఁగి మూర్ఖవృత్తి * నెదురుపడక
యుచితవృత్తి నతని * యుద్ధతి మేఁపడిఁ, గడపి హీనబలుఁడు * నెడక నిలుమ.

చ॥ వలదుఁ గులంబు లేనిపరి * వారము గోటియు నేల శౌర్య న
గ్గలికయు భక్తిపెంపు మఱిఁ * గల్గి మహాప్రజ్ఞమిశ్ర మౌబలం
బిలువని గర్రెసేని నిల * యెల్లను నేలఁగఁ జాలు వేయురా
జుల విను రాజు నేర్పరియు * శూరుఁడుఁ గావలయుం జుమీ కృపా. ౧౦౭

క॥ కిరణములభంగిఁ జతురపుఁ, బరిజనముల నెందుఁ జొనిపి * పరకృత్యంబుల్
నిరతంబును గనుఁగొనుచును, దరణికరణి వెలుఁగు టొప్పు * ధరణీశునకున్.

తే॥ అలుకఁగారిమి ఫలవంబు*లగుచునుండఁ, గృత్యములఁ దానెఱుంగుచు*నిత్యవిధుల
నాయములునవ్వయంబులు* నరసికొనఁ,సంపదలు గాంచియునికి రా*జన్యగుణము

క॥ తనయుల నయినను నమ్మిన, జనపతి సిరిఁ గోలుపోవుఁ* జతురతమై న
మ్మినవాఁడపోలె నమ్మక, యునికి సకలజనులయెడల * నురవైయుండున్. ౧౧౦

క॥ చోరులచేఁ జెడకుండం, గ్రూరులచేఁ జావకుండఁ * గువలయజనులన్
జారులచేఁ బడకుండ ధ, రారమణుఁడు నేర్పుఁగలిగి * రక్షింపఁ దగున్. ౧౧౧

క॥ ఆవు చేహారముఁ గృషియున్, సవరణలును ఖనుల సొంపు * సరియ ట్లగుటన్
భువిఁ బనులు గలుగుకాఁపుల, నవనీశుఁడు గన్న ప్రజల * యట్లరయుఁ దగున్.

క॥ అరి మిగులఁ గొఱుకఁ గ్రొవ్వులఁ, బొరిమాలఁగఁ బిదికినట్లు * భూవర కడుపుల్
వెరపునఁ బెనిచినయట్లును, నరపతి ప్రజలచేత నప్పు * నముదాఁగొనవలెన్. ౧౧౩

క॥ విను కర్షకులును వణిజులు, ననఘా గోరక్షకులు ధ * రాధీశునకున్
ఘన మొడఁగూడెడు చోటుల, కనేకవిధములను నెల్ల * సాద్యస్థలముల్. ౧౧౪

తే॥ ధనములకు ధాన్యములకును * తృప్తితలము, లయినవాని కింపకయును * హానిగాక
యుండఁ దనకును బండార * మొదవఁదగును, నార్జనము సేయవలయు భూ * పాలకుండు.

క॥ తను హీనుం డని యెఱుఁగక, మును ప్రబలునితోడ శీఘ్ర * ముగ సంధానం
బొనరింపవలయు నతనికి, ధనం బొసఁగి యైనఁ బతికిఁ * దగు నిలఁ గావన్.

క॥ అరయుచుఁ బ్రజ వర్ధిల్లఁగ, నరయేఁటేఁటఁ గ్రమవృద్ధి * యగునట్టులుగా
నరపతిఁ గొనఁగ వచ్చు, స్వైరవునఁ బెంపంగఁ జాల * నెఱయు ధనంబుల్.

క॥ దమియింపఁ దగినవారల, సమయమున దమించి వారి * సంపదలు మహీ
రమణుండు దనదు బండా, రముగా సమకూర్చు జనము * రాగిల్లంగన్. ౧౧౭

క॥ అపనికిఁ గీడు రోయుచు, భూపాలుఁడు ధనము గలుగు * పురుషులసిరిఁ దాఁ
జూపోపక కొనఁదగదు ద, యాపరుఁడై పెంపవలయు * నఖిలజనములన్. ౧౧౮

క॥ అన్నలుఁ దమ్ములుఁ గలుగుట, యున్నతుఁగాఁ జేయు నెంతె * యును నృపతిం దా
మన్ననయు సిగియును సం, పన్నంబులుగాఁగ వారిఁ * బాటించు టగున్. ౧౧౯

క॥ ఒలఁగముఁ గల భూపాలుఁడు, గలనిమహీశ్వరుల బుద్ధి * కిని వెఱఁ గగుచున్
బలియుఁ డగు లేనివానిం, జులుకనగాఁ జూతు రెట్టి * శూరుండైనన్. ౧౨౦

క॥ ఎక్కువతక్కువమాటలు, నుక్కివములు నెందుఁ గీడు * నొందించుటయుం
బెక్కుదనయన్నదమ్ముల, దిక్కున నన్నియును సైఁపఁ * దేజము సేయున్.

క॥ లోపల రాఁజుచుఁ గొగయుచుఁ, బాపంబులు దలఁతు రోపి * బలిమియు వెలుపుం
జూపక తక్కురు కెలనికి, నేపాటను వారి నడపు * టెంతయు నొప్పున్. ౧౨౨

తే॥ చాలుదురు వారు నృపతికి * మేలు సేయఁ, గీడొనర్పంగఁ గావునఁ * గిల్బిషములఁ
బొరయ కుండంగ వారల * నరసికొనుచుఁ, బొదివినడపుట కార్యంబు * భూవిభునకు.

క॥ విను చిల్లయుడినయూరును ధ, మును విమలిప్త మగుశస్త్ర * మును నెట్టియుని
శ్రుతిపై సైనఁ బ్రయోగిం, చు నరపతి నరకమున వ * సించు నృపాలా. ౧౨౪

క॥ శరణాగతుఁ గాచియు నని, నరిపోటులఁ బడ్డఁ దెచ్చి * యరపేడయు ధరణీ
సురులం బోషించియు నానా, ధ్వరములు సేసియును రాజు * దలఁగు దురితముల్.

తే॥ ఏటఁ గనుఁగొనఁ జేర్చిన * క్లేశ మెసఁగ, నంగములు పెంపుఁ బలికిని * బింగమునకుఁ
బుట్టినట్టియుగ్రతయును * గట్టి మేలయు, వఱకుఁ గలబాధవీయుల * వలయుననికి.

క॥ తమ కేం బగ నైన నరి, తమ దైన్యముఁ దెప్ప నెదురు * గర్వించినఁ గ
య్యము వోడిచి గెలిచి యరిశే, షము పెడ పదయుక్తమావి * శదుఁ డగు టొప్పున్

క॥ కాలవిపర్యయమున నర, పాలుఁడు దా మొక్కి రైనఁ * బగతుఁ గలఁడే త
చ్చీల మెఱిఁగి తతి రైనం, గాలనిపురి కనుచునది సు * కరముగ వానిన్. ౧౩౨

క॥ పెక్కంద్రతోడ నీరస, మొక్కటఁ జేసిన కొనక తఱిఁగి * యున్న పగఱతో
ను క్కారి బంధుభావముఁ, దక్కటిపగఱయెడ వలయుఁ * దా నెఱపంగన్.

క॥ తనకడకు వచ్చి మొగ మో, డనివాఁ డగుదూత వల్కు * టకు గోపింపం
జనదు జననాథునకు దూ, తునిఁ జంపిననరక మగుట * ధ్రువ మని రాద్యుల్.

క॥ నియతి మెయి నెవ్వఁ డింద్రియ, జయమును భక్తియును జిత్త * సారము దృఢసం
శ్రయముఁ గలిగ గొలుచుం గృప, నయసంపన్నునిఁగఁ జేయు * నధిపతి యతనిన్

ఆ॥ కోరి తోఁటవాఁడు * కుసుమఫలంబులు. గోయునట్లు రాజు * గొనఁగవలయు
నవ్వనంబు నతికి * యంగారములు సేయు, భంగి రైన భూమి * పాడు గాదె

క॥ ప్రభువుల నుపచారంబుల, విభుఁ డనురాగిల్లఁ జేసి * వెదకుచుఁ గాఁపుల్
సభయులు గా కుండ ధనము, నభియుజగత్సిద్ధిఁ బొందు * నుర్వీనాథా. ౧౩౩

క॥ నమ్మమి మృత్యువు పెద్దయు, నమ్మట యనమృత్యు వగుట * నరపతి నమ్మా
నమ్మక పని గొనునది ని, త్యమ్మును నూత్నమతిఁ దాన * యరయఁగ వలయున్.

క॥ మృదుమధురవాక్యముల నిం, పొదవెడుచిఱునవ్వుతోడ * నుర్వీశుఁడు స
మ్మదము సచివులకుఁ బ్రజలకు, నొదవింపఁగ వలయు సదిమ * హోన్నతిఁ జేయున్.

క॥ వినుము మొక్కటి సెప్పెద రా, జనవానికి నెల్లఁ దప్ప * దవనీశ్వర యె
ట్లును పారకస్థలంబుం, గనుఁగొనవలయు టిది వేద * కథితము నమ్మీ ౧౩౪

క॥ ఆరామాదికనిజసం, చారస్థలములకు దేశ * సంధులకుఁ బురీ
ద్వారములకు నగరికిని ధ, రారమణుఁ డొనర్పవలయు * రక్షలు నియతిన్.

తే॥ అరులకడ నిజభూమియం * దనుజతనుజ, బాంధవామాత్యమిత్రులు * పాల వేష
ధరుల వేగులఁ గాఁ బెట్టి * ధరణిపుడు, వలయు నొండొరు లెఱుఁగని * వారుగాఁగ.

క॥ పులి గూనలఁ దినుచుచందము, గలిగిన నంతటన నిలుచుఁ * గాక ధనంబుల్
గలుగుట మీఁదం గావున, జలగ తిగిచినట్లు గొనఁగఁ * జను నిల సొమ్ముల్.

క॥ మత్తుఁ బ్రమత్తుని విషయా, యత్తుని దుర్బలుని జాచి * యట్టి పగతుపై
నెత్తువది శిఖివిషాదుల, నుత్తలఁ బెట్టునది యతని * యుర్వీ కడంకన్. ౧౪౦

ఆ॥ కయ్యమునకు వలదు * కాల్బలవ్వ బీదిప పా, మమున ఖేదమునను * మార్తమునను
మెత్తఁ జేసి చెఱిచి * మెయివడిఁ దప్పించు, కొను తెఱం గెఱింగి * కొనుట మేలు.

చ॥ జనపతుఁడు బోలె నర్మిలిఁ బ్ర * జం బరికించుచు షష్ఠభాగముం
గొనునది వారిచేత నరిఁ * గోటివిధంబుల నాపదత్తులం
గని వనగోపలాకరవ * గ్రముఖార్థకరంబు లారయుం
బనుచుచు నన్నిటన్ ధరణి * పాలుఁడు గన్నిడి యున్నఁ జెంపగున్. ౧౪౨

మ॥ అఁదయుం దప్పు కృతం బెఱుంగు మదలో * భావేశముల్ సేదము
ప్కరుఁ డాత్మస్తుతి లేదు సేయు నియతిం * గార్యంబు లీగుల్ ఘన
స్థిరముల్ శూరుఁడు గర్వి గాఁ డశతుఁ డ * స్త్రీలోలుఁ డర్థోధనుం
డరి నొవ్వం గొనఁ డన్పగర్తుఁ గనురా * జత్యంతదీప్తుం డగున్. ౧౪౩

—:*:—

(54) రాజసేవాప్రకారము.

క॥ చనువానిచేయుకార్యం, బున కడ్డము సొచ్చి చేయ * పున మెలఁగుడుఁ దా
నను బయిఁబూసికొనినఁ దన,మును మెలఁగెడు మెలఁకువకును * ముప్పగుఁబిదపన్.

ఆ॥ రాజునొద్దఁ బలువు * రకు సంకటంబు గాఁ, దిరుగుపనుల నెంత * తేజ మయిన
వాని బుద్ధిగలుగు * వారొల్ల రటమీఁదఁ, జేటుఁ దెచ్చుచెల్లు * సిద్ధ మగుట.

క॥ ఊరక యుండక పలువ్వర, తోవర మొసఁగంగఁ బలుకఁ * దొడరకయు మదిం
జేరువ గలనాగరికులుఁ, దారుఁ గలసి పలుకవలయు * ధరణీశుకడన్. 3

క॥ వేటోక తెఱఁగున నొరులకు, మా టాడక యునికి లెస్స * మనుజేంద్రునకుం
దీఱమి గలచోటులఁ దా, మీఱి కడఁగి వచ్చి పంపు * మెయికొనవలయున్. ౪

చ॥ ధరణిపుచక్కఁగన్గొదురఁ * దక్క పిఱుంద గానియట్లుగా
నిరుగెలనం దగం గొలిచి * యే మనునో యెటు నూమనో కో యె
వ్వరిదెస నెప్డు చేతలఁపు * వచ్చునో యాతని కంచుఁ జూడ్కి సు
స్థిరముగఁ దన్ముఖంబునన * చేర్చుచు నుండుట నీతి గొల్వనన్.

క॥ నగళులలోపలిమాటలు, నగు నే వెలి నుగ్గడింపఁ * దన కేర్పడ నొం
డుగడం బుట్టినఁ బతి విన, నగుపని సెప్పెడిది గాక * యాతనితోడన్.

క॥ అంతిపురముచుట్టఱికం, బెంతయుఁ గీడంతకంటె * నెగ్గు తదీయా
పాంతచరకుబ్జవామన, కాంతాదులతోడిపొందు * కలిమి భటునకున్. ౭

ఆ॥ ఉత్తమాసనములు * నుత్కృష్టవాహనం, బులును గరుణఁ దమకు * భూమిపాలుఁ
డీక తార యెక్క * నెంతటివున్నన, గలుగువారికైనఁ * గార్య మగునె. ౮

క॥ మన్నన కుబ్బక యవమతి, ద న్నొందిన స్రుక్కఁబడక * ధరణీశుకడన్
ము న్నున్నయట్ల మెలఁగిన, యన్నరునకు శుభము లావవు * నాపద లడఁగున్.

క॥ జనపతి యొక్కరి నైనను, మనుపఁ జెఱుపఁ బూని యునికి * మదిఁ దెలియ నెఱిం
గిననైనఁ దాను వెలివు, చ్చునె మునుము న్నట్టిపాల * సుండును దానిన్. ౧౦

క॥ తా నెంతయాప్తుఁ డైన మ, హీనాయకుసొమ్ము పాము * నెమ్ములుగా లో
నూనినభయమునఁ బొరయక, మానినఁగా కేల కలుగు * మానము బ్రదుకున్.

ఆ॥ ఆవులింత తుమ్ము * హాసంబు నిష్ఠీవ, నంబు గుప్తవర్త * నములు గాఁగఁ
జలుపవలయు నృపతి * గొలు వున్నయెడల బా,హిరము లైనఁగలని * కెగ్గులగుట.

క॥ వైరులదూతలు నెర వగు, వారు నిరాకృతులుఁ బాప * వర్తులుఁ దమకుం
జేరువగా వర్తించుట, గేరమి తుదిపోయి చేటు * నిందయు వచ్చున్. ౧౩

ఆ॥ వసుమతీశుపాల * వర్తింపనేనంగు, తోడనైన దోమ * తోడనైన
వైర మగుతెఱంగు * వలవదు తా నెంత, పూజ్యుఁడైన జనుల * పొందు లెస్స.

క॥ కలిమికి భోగముల కదా, ఫల మని తా మెఱసి బయలు * పడఁ జెల్లుగ వి
చ్చలవిడి భోగింపక వే, డ్కలు సలుపఁగవలయు భటుఁడు * దంపవతోడన్.

---

(౫౫) మంత్రి.

క॥ ధుర్యత ననాగతము లగు, కార్యము లూహించి కని త * గం జేయునయా
చార్యుఁడు సౌఖ్యముఁ బొరయును, నార్యస్థితి దీర్ఘదర్శి * యనుమానక్రియన్.

తే॥ మెలఁగువాఁడును నిజరంధ్ర * ములకు మాటు, సేయఁబరరంధ్రములు గని * చి
క్కువఱుపఁ, జాలునిపుణుండు నై సువి * శాలబుద్ధి, గావలయు మంత్రిము
ఖ్యుండు * గౌరవేంద్ర.

—:(*):—

(56) సేనాధిపతి.

క॥ మొన దీర్చునెరవు యుద్ధక్రమము, లనేకము లానరప్పు నేర్పు * నాయుధముల వి
న్ననువును బోటులకోర్వం, బును సేనాపతికి నైజ * ములు గా వలయున్.

---

(57) దూత.

తే॥ కులము శీలంబు హితవాక్య*ములును నేర్పుఁ, గార్య వాదిత్వసద్వచో*గౌరవంబు
దలఁపుఁగలుగుట దక్షత*యలఘుగుణము, లండ్రుదూతకునియ్యేడు*నార్యజనులు.

---

(58) ఫలశ్రుతి.

ఉ॥ భ్రాజితవృత్తిమైఁ బరఁగు * భారతసంహిత సంయమీంద్రులా
రా! జయనామకంబునను * రాజితభంగి జగత్త్రయంబునం
బూజితకీర్తియై నెగడు * భూరిజయోన్నతిఁ గంద్రు దీనిచే
రాజు లిలానురక్తి య * రాతుల గెల్తురు విన్నయంతటన్. ౧

ఉ॥ భారత మర్థితో వినిన * భక్తిఁ బఠించిన శ్రీయు నాయువున్
భూరియశంబునుం బ్రమద * మున్ దృఢవిద్యయుఁ గల్గు వారి కే
కోరిక లైన వేగ మొనఁ * గూడు సుపుత్రుని గాంచి సద్వరున్
గారవ మొప్పఁగాఁ బడయు * గర్భిణియు న్వరుసం గుమారియున్. ౨

ఉ॥ శిక్షితచిత్తులార శుభ * సిద్ధులు పొందు ననేక జన్మపా
పక్షపణంబున న్వెలుఁగు * భారతసంహిత కెల్లఁ బుండరీ
కాక్షుని వాసుదేవుఁ బ్రక * టార్థముగాఁ గని విన్న మానవుం
డక్షయపుణ్యలోకముల * యందు రమించు నిరామయస్థితిన్. 3

భారతనీతులు, జాతీయములు, ఉపమలు,
మఱియు
మంచి మంచి మాటలు.

అ

అరాతులు సాధుల మెత్తురే

అనుగ్రహించి తగఁ బనిగ్రహింపుము.

అల్పులకు ద్రిమ్మంగఁజే దైవ హేళల యుబ్భంగి.

అతఁ డతిలోభదూషితుఁడు.

అందఱు నొక్కమాటగా నీతో నాడుమనిరి.

అసత్యలోభమున సిరి యడుగునే.

అనలంబుం జీర బంధించిన యటుల.

అతని తరమునకుఁ దగినట్లు పలికె.

అని దొలిముద్ద గొందుము.

అనుమానింపక సభలోనను నేఁ జెప్పికొన వలసె.

అంతవారెందు నెవ్వరులే రింకనుబుట్టరు

అలుక మొగంబున ముడివడి.

అంగనల నంగనాపూర్వుల నంగనాభిభానుల నంగనాకారులను వధియింపను.

అపాండవ సేనాసాగరము నివురఁ జేయుదు.

అగ్గలిక మీది దరికొను నగ్గి తెఱంగమర

అతిశయముగఁ బొంగు జలధియనఁగ.

అడ్డపడియెఁ బొంగిన వననిధికిని వేలవోలె

అతని వెలియేనుఁగుఁ గెంపుఁ జేసి.

అంబరమణి యపరరత్నాకరంబు సొచ్చె

అతఁడు పడియెను మేరు వొఱగినట్లు.

అది కరతలామలకమై తోఁచెను.

అవిధ్వము రోమహర్షణమయ్యెన్.

అడుకులు దిన్నట్లగునే.

అగ్రజుని పనుపుసేఁత వ్రతము కాదె.

అద్భుతరసంబున మునింగిరి.

అనఁగి పెనఁగి వర్తిల్లుచుండిరి.

అలుక హరించు ధర్మములను.

అరులకు సిరి యిచ్చెదనను వెరవిడియుం గలఁడె.

అందని మ్రాఁకుల పండ్లుగోయఁ దలంచుట హితమే.

అశ్రుపూరము కనుఁగవలో మిఁగింగికొనుచు.

అప్పులుపులు పెడచెవులఁ బెట్టి.

అసభ్యంబులగు మాటలాడెను.

అంప పెనువెల్లిముంచి బిట్టార్చి పేర్చెద.

అరవాయికొనుట కర్జము కాదు.

అంధులకు నూఁతకోలగా నుండుము.

అతఁ డేతన్మాత్రుఁడె చూడఁగన్

అపుత్రస్య గతిర్నాస్తి.

ఆ

ఆత్మసంస్తుతి పౌరుషమగునె.

ఆపులికి దుర్వారోద్యముండైనహరియుం దోడటె.

ఆవిక్రమపరిణతి చూడఁ గనుదోయి పదివేల్ వలయున్.

ఆఱంగల దీపమట్లతఁడు మండుంగాక.

అతని సాధింతుఁ గాక

ఆశ్రితమానవు వీటఁ బుత్తురే.

ఆబాల్య వృద్ధంబుగా.

అలలోని యాఁబోతునుఁ బోలె.

ఆపత్పయోనిధి మునుఁగకుండఁ గాచితివి

ఆదికారణ మితఁడ మీ యాపదలకు.

ఆపరాభవం బనలముపోలె నున్నది.

ఇ

ఇట్లుగా దట్టని చక్కఁబెట్టుట

ఇట్టివారి నెందుఁ దడవుమా.

ఇట్టి యెరవు మాటలేల

ఇంద్రుఁడైన నీ కెదురగునే.

ఇఁకఁ బలికిన నోరు వ్రేయింతుఁ జుమ్ము

ఈ

ఈయత్తాలు మఱుమాటలిచ్చి.

ఈలోకమెల్లఁ బాడిల్లుమబోలె నైయు
న్నది నీవు లేకునికి

ఉ

ఉగ్రగ్రీహములు లయకాల గ్రహపతిఁ
బొదువు క్రియ.

ఉరగాంగన నలిఁబట్టెడు గరుడుని క్రియ

ఉమ్మలికంబు ప్రోవైనయట్లు.

ఉరియాడు చిత్రము.

ఉల్లమున నిండి ఖేదంబు వెల్లివిరిసె.

ఎ

ఎట్టులైననగుదుం గాని భగ్నవ్రతుండనగు
ట కోర్వను.

ఎండిన యడవిఁ దరికొని మండెడు కా
ర్చిచ్చు మాడ్కి.

ఎవ్వాలను ధర్మంబుగలుగు నవ్వాలవికి
జయంబుగలుగుట దప్పదు.

ఎల్లచుట్టంబులు నేఁడుగదయనుమాకునీవ.

ఎగ్గులేదు వారికెల్ల లగ్గు.

ఎప్పు డుచితమే యొరులయింటఁ బొత్త
నుండఁట.

ఎఱుకలేమిఁ జేసి యింతు లెవ్వరు నపరా
ధయుతలు.

ఏ

ఏఱువాఱుతెంచు నెసక మెసఁగ.

ఏను వాదాలెను చెప్పెదఁ దక్కటివారు
దమతమ చాటులు దాగ చెప్పెదరు.

ఏనుంగువోలె నీలావు నీవెఱుంగవు.

ఏమతి రక్షపాలని మృగేంద్రుని నొక్క
యుఁ గోలుపుచ్చు.

ఏకాకియుం బదాతియు నదెట్లొకొ.

ఒ

ఒక చీరికయైనను బంధి యిత్తునే

ఒండొరులకు మార్కొలయుచుఁ దాఁకుచు

ఒకపలుకద్దముగా నొడివెద.

ఒడుపుదప్పిన మహానాగంబునుం బోలె.

కయ్యంబునకుం గాలుద్రవ్వుట.
కౌరవ్యసైన్యము బాతివటుల వాహో
మునకుఁ బ్రేలెడిఁ.
కులకులోఁ దలవంపగు గూడుగుడుచుట
కదిండి మగండవు.
కారూహలంబు దళుకొత్తెడు చిత్రము
కర్తదుశ్శాసన మంత్రిత్వంబు గార్యతంత్రి
మగు వే.
కటకటంబడి.
కాలపాకమయ్యె నీవరపతి ప్రకరమునకు
కోఁజెల్లఁబుచ్చినసురగంబు లేమిసేయును
కాలావధి యయ్యెఁ గావలయు వారికి
కాగిన యెనగుల కరణిని
కొలువు విరిసి చనియె.
కీడొనరించినవారికిఁ గీడగుటరుదయ్యె.
కన్నాకు మనకు భీష్ముఁడు.
క్రొవ్వెలరారంగ నిలిచి.
కొటివియుఁ గోటివియుఁ దాఁకిన తెఱఁ
గున.
కయ్యపు జోలి మానెదఁ.
కూరాకుఁగోసి తినియెద ననమూ.
కవిసి యుగాంతదండధరుకైవడి.
కార్చిచ్చు గవిసిమృగతతి నేర్చు కరణి

కూర్మిమైనిత్తుఁ గండలుగోసియైన
కర్కటిగర్భంబుకరణి గాత్రిమువ్రి
చ్చెఁ.
కుందికుందివగలఁ బొందిపొంది.
కొండకూలినట్ల కూలె.
కన్నులఁ నిప్పులురాల.
కటకటాయనుచు, నింతపుట్టె నేయనుచు,
నింక నేమి గలదనుచు, నెట్లు సేయంగ
లవారమనుచు, నేది తుదియనుచు.
కలకిల నవ్వుచు.
కీడుమేలాడక యూరకుండె.
కులంబునకు గుద్దలికొనివచ్చితివి.
కలలోనఁ గన్నచందమువలెఁచుచు.
కూష్పట నూత్నరత్నమునకుం గనకంబు
నకుఁ.
కర్కటి గర్భము ధరించునట్లు.
కొంకు కొసరించుకయులేక.
కన్నులసన్నలం బనులు కైకొనిచేయును
క్రూరోల్లాసము పల్లవింప.
కర్మవిపాకంబు గడవంగలావె.
కామభోగనిరతుఁ డోటుపడఁడె.
కన్నీరు చెవులకొలంకులు నింప.

గ

గండు మిగిలియున్న వాఁడు.
గోపహీనమైన గోపతితతివిధంబు.
గాఢధైర్యసారా.
గతములయినకార్యములు గ్రమ్మతింప
రాదు.

గజ బృంహితంబులు, హయహేషలును
జెలంగ.
గుఱులలోఁ బరమగురువు వల్లియ.
గుణవంతులగుణములు నిర్గుణుఁ డెఱుఁగమి
దెల్లము.

చ

చెవికిం జేదగు నీవాక్యము.
చిచ్చునకుఁదోడు కరువలివచ్చుగతి
చవుటఁబెట్టినవిత్తుల చందము.

చులుకదనంబునవిప్రున కలుకంగాఁదగదు
చిచ్చుదూది దరికొనుమాడ్కిఁ
చీమలం గాలం జమరుచందంబున

చేష్టలులేక చిత్రములయాకృతి నున్న వారు.
చూపోపక.
చెప్పఁదగుమాటలేమియుఁ జెవులుసోకవు
చిత్రరూపములట్ల నిశ్చేష్టితంబులయ్యె సర్వభూతములు.
చులుకని పరుసనిమాటలు గఱపిపుచ్చి.
చేటువాటిల్లె.

చించి చెండాడెవడు.
చెయి కాల్పరుం జూడ్కి వలవేళాశఁకను నట్లు
చావోటములు రెండును నొక్కరూప.
చరమగిరినుండి పడియెడు తరణి కరణి
చర్వితచర్వణము.
చక్కని చిక్కని మేనులు.
చిత్తక్షోభం బొనరించుట.

జ

జూదపుసిరి యాసపడంగాదు.
జనంబుల చూడ్కులకుం బందువగుచు

జాదరియాలికి గరువతనంబెక్కుడిది.

డ

డెందమ్ములు గొందలం బంద.

డోలాందోళితమానస యగుచుం.

త

తుది కటకటంబడుట.
తప్పదు మేరువుతిరిగెనేని.
తమమై వాఁడిమివచ్చిన నిప్పులవేఁడిమి సెకినట్లు.
తనుఁదాన పోలుఁగాకేమనవచ్చు నతని కాంతత.
తప్పొకయింత నావలనలేదు.
తమవారికి సిరికైవధించుట సద్ధర్మంబె
తారలకుం జంద్రునిగతి వారికిమేటివీవ.
తత్ప్రపంచం బంతయు వివరించిచెప్పెద
తల్లిదండ్రులు ప్రజలకుఁ దప్పుదారులెల్ల సైరించినట్లు సహింపవలయు.

తొలితొలి గోరికొనక బాలునికీడగు.
దీపిదరుకొత్తు పలుకులఁ దేర్పవన్న.
తియ్యనగావ ప్రాణముల్.
తులువా! నీకలను గుణముదోఁచెం బ్రజకుఁ.
తెప్పిరి లేచిమాచి సేదదేరి
తలచక్కఁ ముడిచికొని.
తామ్రముఖుండై లేచి.
తోడై డాపట వలపటఁగూడి.
తపస్వులకేల సంపదల్.
తల్లియుఁదండ్రియుఁ గురుఁడు దైవము నాకరయంగ నీవ.

ద

దొరకుఁ గులనాశనుండను దూఱుమేలె.
దుర్మాంసముఁగోయు వైద్యునిక్రమంబున నాతనిఁద్రుంచి.
దవానలుఁ జమరంగశక్యమె.

దురిసివపుండుల నుప్పువెట్టె
దుర్వారంబగువిధిచేఁతకు నేరికి నడ్డపడ వశము.
దీర్ఘక్రోధుఁడైచేపతి కీడొందుక.

దండము పట్టె సముద్రంబుగాఁపు వోవు ఘంటరంబుతొయ్య.

దివిపోఁగ్రిత ఫూఁటుకట్ట.

దండుపాటింప.

దైవాధీనం బగుదాని మానుషంబున మానింప వశంబుగాదు.

దౌర్గత్యంబు బొందెయొయ్య.

దైవఘటనలు దప్పింప మావశంబే.

దరహసితము తనవిభునకుఁ దోడత్తుకాఁగ.

దుర్గలకేమతి నమ్ముఁగఁబోటుకే.

ధ

ధర్మజయుతియని యుండువాఁడు.

ధర్మచ్యుతి లేకుండ నట్టికార్యంబు నిశ్చయింపు.

ధాత్రి తమ్మతిపారవిధమునఁ దిరిగె.

ధైర్యము మానంబును వీటఁబోవ.

ధర్మమధర్మము నోర్వకున్న.

ధర్మసంకరము గాకుండఁగ.

ధర్మహేమాచలుఁడైన ధర్మసుతుఁడు.

న

నవ్వులాట.

నిష్కారణంబ దిగవిడువఁదగునె.

నామలంకు లెల్లఁ జేఁదకైవసేఁ డనపెడచెవులఁ బెట్టి.

నీవరవాయిగొనక నడుపుము.

నీవు కంటికి రెప్పయుఁబోలెమాటయియుండుము.

నాతికప్పవిధమున.

నీగాండీవ మెట్టఁబోయె నంగడికి

నామదిమియు నీకమారతనముఁగాఁ విజయుండెఱింగడుగాఁ.

నాకునిదిరేమిపని రిత్త నడమనుండి

నిన్ను యుఁజసధ్విపోయితి పున్నయుఁజవు నేఁడు దీర్చియుఁకిపెద.

నేలయఁచివినూఁగిన్నట్లు నెఱనెబలంబుల్.

నాచేతిబలువు మాచెదవుగాక.

నీచేతనేఁడు వినఁగవలనె వేఁడిపలుకులు.

నీవొక చెలియలికట్టవయి మమ్ముఁ జేకొనుము.

నీయెడ వాత్సల్యంబకాని మాత్సర్యంబు లేదు

నీవలన సనాథంబై యీవీడెంతయును మెఱసె.

నిప్పులఁబసినట్లు గాలి నిలువఁగ లేమిఁ

నీకూరిమి పొరపొచ్చెముగాక యుండవలదె.

నిక్షేపంబుగాఁ గైకొని యేమనీకడాకుం జనుదెంచితి,

నీ రక్షా లఁకికి నిధి దోచ్పడునె

నానిశ్చయంబు శిథిలంబుగాదు.

నఱుకఁ బడిన యడవి తెఱఁగున

నీయెడఁ జఁచలయయ్యెను శ్రీ.

నివుఱుఁగవిపియున్న నిప్పువోలె.

నీరూపము చూచిమానృపతియుద్వేగ్యాయ

నీకము సన్నవ వెలఁగద.

నాకేడుగడయుం నీవ కావున.

నేనెట నీవెట నూతుఁడొట.

నామనంబు మలమల మఱఁగెడు.

నిర్మూలంబుగాఁ బోఁజల్లిన సామ్రా
    జ్యముఁగొన్నయట్లగునె.
నిన్నాఁడాడిమగఁడనుట యెదుపుడు
నాయుల్ల మరయ నిముసమా కారోరా

నొప్పింపఁబడిన శాస్త్రముపాయము తగగా
    టి తెగటార్చుభంగి.
నాథుల దూలింగఁగాదు సతికి.
నీవు రాజవుగాక నీ తేజ రాజసే.

ప

పెచ్చు పెరిగి
పోయిన పోకలు
పెట్టనికోట నీకు హరి
ప్రళయకాలముసముద్రముభంగిఁ బొంగి
పగ యడఁగించు టెంతయు శుభంబు
పాలునునీరునుబోలె నెయ్యమెనుండుఁడు
పెద్దమిత్రుక్కి వెఱఁగందిచూచుట.
పౌరుషము పద్ధతి ఫలసిద్ధి పొందునో
    దైవము దోడ్పడక వలయు.
పోటునకిచ్చగిన్నురోకోపోధరో కానలకు
పనివియెద
పడపడ పోనిమ్ముపోనిమ్ము.
పెద్దలెల్లఁ జెప్పిరి మొగమోట మింతలేక
పెక్కుపోకలం బోయితి.
పారలంగఁయుంతయుం బోకలిత
పట్టువడ్డ మ్రుచ్చుపగిది.
పలికి బొంకఁదప్పవచ్చునే.
పులిఁబొడఁగన్న లేళ్ళగమివోలె.
పులి కగ్గమైన జింకలవిధమున.
పరనిందయు నాత్మగుణోత్కరపరికీర్త
    నము దగదు.
పాణివియోగంబుసేసిరైనను భార్య
    పతికి హితంబు సేయవలయు.

పెనుగాలిఁదూలు మొగిళులో యన.
పతిరహితాత్మ యైన సతిభంగి.
పాముఁబొదివి పడఁదిగిచిన చీమలగమి
    క్రియ.
పెనుగాఁడెఁబెరుగు కార్చిచ్చుఁబోలె
పులికిఁ బసులు వాతినక్రియ
పౌరుషమునిరర్థకము, దైవమధికంబు.
పేరిటి దిపుడు పట్టి నాలుకఁ గోసెద.
పసులవనముసొచ్చు పులివోలెఁజొచ్చెద
పులిఁగనిన హరిణచయమునట్లు కంపము
    నొందెర
పొంగారిన సముద్రంబుచందంబుగ
పెన్నిధిఁగన్న పేదవోలెం గృతార్థుండై.
పుట్టలోపలి మహాభుజగేంద్రుఁడు రేఁ
    చినట్లు.
ప్రతిన సెఱపుటన్నపులకుఁ బరమధర్మము.
ప్రాణంబు పాణిమై నన్నుఁ దన్న కాగ
    భావించి.
పెద్దలుగారె సద్దిజాల్.
పున్నమనాఁటి చంద్రునిచంద మమరె
హేమంతము చందమున నెంతయు భీష
    ణమై.
పగతుని భంజించుట యెంతటిపని,
పలుకు తేర్పడ విని కొత్తఁబడినయట్లు,

బ, భ

బకుగయిసాలలోఁ బడినబల్లివిధంబు
బ్రదుకుతెరువైన పలుకులు.
బుజ్జగించియుం గినిసియుఁ జెప్పెను.

బెబ్బులియున్న పొదరుసొచ్చు లేళ్ళచం
    దంబున.
బ్రదికియుండిన శుభములు వడయవచ్చు,

బుడిబుడి మాటలాడుట,
బంకనిర్మగ్నమైన గోవునుంబోలె,

భుజబలమున జీవించుట నిజధర్మము, పెత్తిఁ బదుట నింద్యము,

మ

మడుఁగుఁజీరయందు మసిదాఁకినట్లు,
మగటిమి వారికిఁడు,
మంటపై మిడతలు మూఁకఁదలఁచుట,
మోముబిద్చుచు నిటులనెను,
మున్ద్రాటఁగాలుఁ గుప్రివ్వనేల,
మొగము జేవుతింపఁగఁ జనుదెంచెను,
మంటపైఁ గప్పమ్ము శలభవర్గముచాడ్పున
మహాద్రిం గదల్పఁగఁ బోలునే,
మనకు కీడుగడయుదాన కారి,
మంగళకార్యసంచయము మ్రోసె నాకసము దీటుకొనఁగన్,
మముఁ గడతేర్పఁదగు,
మొగంబు గంటువెట్టికొని,
మగఁడులేనిమగువమాడ్కిఁ గాంచెన్నె,
మారి మసఁగినట్లు,
మానుషమేటికి దైవాధీనము సర్వంబు,
ముదంబుమోములన్ వెలివిరియంగ,
మొగమునఁ గయ్యపువేడుక చిగురొత్త,
మనమునసంతస మొసక మెసఁగ,
మును పడ్డపాట్లు,
మనంబుప్రియ్యమైపోదిదితాతఁజేసినదియు

మన మనఃపీడ దెగున్,
మృదువులకుఁ జాలమృదువులు కడుబెట్టిదులు బెడిదంపువారికి,
మిములోఁటిబోధకుల్ శోకమునఁగుందుదురె,
మాఱుమానిసి లేకుండ మడిసిరెల్లవారు,
మీమాన మేయూరికిఁబోయె,
మంచుమఱఁగువడిన మార్తాండునిఁబోలె
మహాపదలకుం బరిహరణంబు హరిస్మరణంబు,
మహాభూజము వంటకట్టియలకై ఖండింపఁగా నేటికిన్,
మున్నుఁగల్లు పిదపఁజన్నుఁబాలై పెరుగుదురు,
మునుచేసినది యనుభవింపగవలదె,
మొగంబు బిగువుడిపికొని,
ముక్కిడి మూఁక,
మా మొదలిటివా రొనర్చువిధము,
మాకు గురుఁడన్నను, ధర్మవిధోపదేష్టయన్నను, బరమదైవమన్నను, మనఃప్రియకార్యకలాపకర్తయన్నను విను నీవ,

ర

రాజులిచ్చువారుగాని వేఁడుకొనువారుగారు,
రహస్యంబు రక్షితంబుగఁ బాటింపుము,
రూపఱకయుఁ జేతులాడవు,
రెండువేళ్ళను మంచిమగలు పెక్కండ్రు గలరు,

రాజులు సేయుపని సాధులచేతఁ జక్కంబడునె,
రాజధర్మ మింతక్రూరకర్మ మగునె,
రౌద్రిరసంబు దలకొత్త,
రొంపిఁబడినగతి నుండెను,
రోగిపథ్యాశనమునకుం బోరనిభంగి,

ల

లోభమోహమదమత్సరముల్ దనుఁద్రిప్ప

లోకము తోడిపాడిగాఁ దలఁచితి,

వ, శ, ష, హ, క్ష, ఱ.

వా రొకతల నేకొకతల,
విధి సేసినగతిఁ బశోకయుండ శివునకువళమే
వీరిరేఖలు తులువలువింతుఱి తగిలి,
వారు బ్రాహ్మణులె యేకీడైన సైరింపఁగక్
వీఁడిడియైనమానిసికి వివేకముగల్గ నేర్చునె
విశ్వాసముతోఁ దనిక్ గొలువవచ్చె మనంబు
వెంగలివిత్తులు,
వారి నింద్ర ప్రవీణుల సేన చేసిరి,
వృథ యాతాయాత విషణ్ణుండై
విప్రునకగునె దోషమును మత్సరముక్
విపులశాఖంగొనిపోవు మహావాతంబునుం
బోలె,
విలయాగ్నిం బోలె దిక్చక్రమల్లాడక్
వెలివిరిసివచ్చు జలనిధి పొలుపున
వేఁడిమి సొంపెసగ నస్త్రవిద్య మెఱ
యుదుక్,
వీనివింటి కెదురక్ విల్లెత్తఁ డెవ్వఁడుక్
వృషభముపజ్జనడచు గోవులపగిదిక్,
వీరావేశము.
శ్రీ రా మోకాలొడ్డినవారి విధము కాదె
శిశిరజలపానంబు సేసి యుల్లసిల్లి
శిశిరవిధులు సేయ సేదఁదేరి,
సాదురేఁగ నేఁతలపాలమున గానినిలువదు
సింగములఁబట్టి వేఁటాడుభంగి,
సకలభువనములనలుచేరికిఁ దేటంటాలును
సంధికిం బురుషకారం మొనర్చెద,
సగము సచ్చిన యొడళులు,
సమరంబునవీవోడుట సముద్రిమింకుట,
హరిణంబులపైఁ జను సింహమోయనక్
హంసలతోఁ బురుశించువాయసములు,
క్షీరోదకవృత్తి,

వాని ప్రతిజ్ఞ దప్పినక్ భూమి విపదంక్షద,
వార్ధి యింకదే,
వారలకతఁడు కోటయుండుఱి.
వారిధులొండొంటిదాఁకు వడువప్పురఁగక్
వెక్కి వెక్కి యేడ్చిరి,
వారిల్చినకనుదోయి విచ్చి,
విచ్చలవిడి,
వీనులకుం బలుకులు చేఁదైనను చెప్పదుహి
తంబు,
వృథాప్రతిజ్ఞాంశు,
వీరలపలుకులు వేల్పుల మతములును వో
క్కండ,
విధిమూఁడినమర్త్యుఁ డేలవినుసుచితోక్తుల్
వారిఁ జంపుదు నొంపుదు భంగపఱుతు
నిడుమపఱుతుఁ జెఱుతు,
వంటయిల్ ఱిందేలుసొచ్చె,
వారుగారమున నాకు నొక్కరూప
విధియెవ్వరి హీనులఁజేయఁ దకట వఱ్ఱిం
డైనక్.
శతపుత్రులఁగల ధన్యులకైన వనిష్టుఁడగు
తనుజుఁడు గలఁడే,

సుఖింగమ్మని దీవించి,
సంతససమయంబున వంతలేల,
సింగంబుల నెందేని నక్కపోర గెలుపం
గలదె,
సౌమ్యాకృతులు గానివారలవాకులు
శిక్షలు నుపద్రవంబులుగావే,
హాసభాసిత ముఖుండగుచు,

ఱెక్కలుగల పెనుబాము పగిది,

SHORT NOTES (లఘు టిప్పణము.)

ఈ శ్వ ర స్తో త్ర ము.

---

(1) శుచియుతు = పరిశుద్ధుఁడును, హంసుఁడుఁ = బ్రహ్మస్వరూపుఁడును, శుచిషత్తుఁ = అగ్నిహోత్రినందుండువాఁడును, పరముఁడుఁ = ఉత్తముఁడును, పరమేష్ఠియుఁ = పరమపదమునందుండువాఁడును, భవ్యుఁ = ఉత్తమపురుషుని గొలుతును, మునులు...గొలుతును = ఋషులును దేవతలును నెవ్వని వాస్తవరూపంబు నెఱుఁగరో, అట్టి సర్వవేత్తయగు నాదేవాంతర్వ్యాపియగు నాపరమాత్మను గొలిచెదను శ్రుతుల...మూర్తిఁ—గొలుతుఁ = వేదములవలనఁ దెలిసికొని జ్ఞానవంతులు దుఃఖములనుకుంచువలెఁబోఁగొట్టునట్లుగా నెఱుఁగు పావనమూర్తినిఁ గొల్చెదను. లోకంబులెల్ల...గొలుతుఁ = లోకములయొక్క సృష్టిస్థితిలయంబులకుఁ గారణభూతుండై యుండు మహాత్మునిఁ గొల్తును.

తే. పక్షిరత్న...గొల్తుఁ = పక్షికి పంజరమును, ముత్యాలసరములకు దారమును, పుష్పహారమునకు నారయు నాధారముగనుండునట్లు ప్రపంచము యొక్క నిలుకడకుఁ గారణభూతుఁడైయుండు కమలాక్షుని సేవించెదను (క్రమాలంకారము)

(2) సహస్రశీర్షుఁ = వేయితలలు గలవానిని, సహస్ర అక్షుఁ = వేయి కన్నులవానిని, సహస్రపాదుఁ = వేయిపాదములు గలవానిని, అలఘులైనవారికంటె నలఁతిఁ = సూక్ష్ములైన వానికంటె సూక్ష్ముని, దయాళుఁ = దయఁగలవానిని.

(3) అమృతమయుఁ = అమృతస్వరూపుని, ఋగ్...సమాజములచేఁ = ఋగ్వేద, యజుర్వేద, సామవేదములయందలి యుపనిషద్వాక్యము లన్నింటిచే, వాచ్యము యైన పురుషోత్తముఁ = చెప్పఁదగిన పురుషశ్రేష్ఠుని, నిక్కమురూపగువానిఁ = సత్యస్వరూపుని, భక్తిగమ్యుఁ = భజనచేయుటచేఁ బొందఁదగినవానిని.

(4) అరణిఁ = నిప్పు చిలికెడి కొయ్యయందు, విప్రకర్మ యజ్ఞవేదగుప్తికై = బ్రాహ్మణుల కర్మను, వేదములను, యజ్ఞములను గాపాడుటకై, ఏకతానిరూఢిఁ = ఒకటే దృష్టితో = ఏకధ్యానముతో

(5) పండ్రెండుమూర్తులుగ నేర్పడునట్లు అదితి పసిఁడి వన్నెఁగల గర్భంబుఁ దాల్చి యెవ్వానిఁగనెనో, ఆసూర్యరూపుండయిన భగవంతుని విష్ణువును మ్రొక్కెదను.

(6) దేవతలను పితృదేవతలను లెక్కిండ్రిమ శుక్లకృష్ణపక్షములందు అమృతము నొసఁగి తృప్తులనుగాఁజేయుచున్నట్టి ప్రకాశరూపుండైన చంద్రరూపుండగు పరమాత్మను గొలిచెదను.

(7) విశ్వసృజాం = ప్రపంచమును బుట్టించువారు, వితతము = విస్తారముగాఁ జేయఁబడినట్టి, సహస్రవత్సర కలిత మహాధ్వరంబునన్ = వేయియేండ్లు చేయునట్టి మహాయాగమునందు, కశ్యపబ్రహ్మ = కశ్యపప్రజాపతి, కనకపక్షున్ = బంగారు ఱెక్కలుగల, తార్క్ష్యాత్మున్ = గరుడరూపముఁదాల్చినవానిని

(8) సువ్యక్తక్షేత్రంబునన్ = మిక్కిలి స్పష్టమైన శరీరమునందు, అవ్యక్తాకృతినిరూఢిన్ = కంటికిఁగనఁబడని రూపముతో, భవ్యతన్ = మేలిమిని, క్షేత్రజ్ఞ వ్యపదిష్టున్ = జీవాత్మయని వ్యవహరింపఁబడువాని, ప్రణుతింతును = నమస్కరించెదను.

(9) ప్రకృతి వికృతులను = మాయాసంబంధములైన మార్పులను, షోడశ వికారములన్ = పదునాఱువికారములను, చెరసి = విడిచి, ప్రకృతివికృతిత్వమున్ = మాయావికారములను, సాంఖ్యాత్మున్ = జ్ఞానస్వరూపుని

(10) అంతశ్చరమారుతములు = లోపలసంచరించు వాయువులు = ప్రాణాపానోదాన వ్యాన సమానములనెడి వాయువులు, శాంతములుగఁజేసి = నిల్పి, అనలసత్త్వము = అగ్నిస్వరూపమును = ప్రకాశమును, శమమున్ = శాంతియు, దాంతియు = ఇంద్రియ నిగ్రహమును, కలజనులు. అంతర్హితున్ = కంటికగుపడనివానిని, జలశయనున్ = నీటఁబరుండియున్నవానిని, యోగాత్మున్ = యోగస్వరూపుని, తలంతును

(11) అపరభవమున్ = జన్మాంతరమును, అపుణ్యపుణ్యములు = పాపమును పుణ్యమును, తలఁగు = విడుచు, అతి శాంతులు = ఎక్కువశాంతియె స్వరూపంబుగాఁ గలవారు, భవ్యప్రగతిన్ = మేలిమిగతిని, ఆనందప్రరూపవున్ = సంతోషరూపుఁడైన, మోక్షాత్మున్ = మోక్షమే స్వరూపముగాఁగలవానిని.

తా॥ జన్మాంతరంబునఁ బుణ్యపాపంబులు వర్జించి యుత్తమగతినిఁ బొందుటకై మునులచేఁ బొందఁబడు చిత్స్వరూపుండైన విష్ణువును ధ్యానించెదను.

(12) చరణనాభిశీర్షములు = కాళ్లు, బొడ్డు, తల, ధరయున్ = అంతరిక్షమును, దివమున్ = భూమి ఆకాశ స్వర్గలోకములును, జగచ్చక్షురగ్ని దిశలు = సూర్యాగ్నులు దిక్కులు, దృఙ్ముఖ శ్రోత్రములు = నేత్రములు ముఖము చెవులుగాను, దీప్తులు = ప్రకాశములో, అట్టి లోకాత్మున్ = లోకస్వరూపుండైన. ఏపరమాత్మకు భూమి పాదములుగాను, అంతరిక్షము బొడ్డుగాను, స్వర్గము శిరస్సుగాను, సూర్యుఁడు చంద్రుఁడు నేత్రములుగాను, అగ్ని నోరుగను దిక్కులు చెవులుగనుండి వెలుఁగుచున్నవో ఆలోక స్వరూపుఁడైన విష్ణువునుగొలిచెదను.

(13) భూతములన్ = జంతువులను, లోకవ్రాతము = లోకముల నన్నింటిని, జలమయమున్ చేసి = జలరూపముగా నొనర్చి, వశ్యఆత్మతన్ = ఆత్మను లోఁబఱచుకొన్నవాఁడగుటచేతను, నిద్రాశయంబునన్ = ఎక్కువనిద్రచేతను, మాయాత్మున్ = మాయాస్వరూపుని.

తా॥ ప్రళయకాలమున స్థావరజంగమరూపంబు లగు జీవులను మింగి, లోకమంతయు జలమయంబుఁగావించి యోగనిద్రను వహించి యాజలముమీఁదఁ దేలుచున్న భగవంతుఁడగు వెన్నుని ధ్యానించెదను.

(14) అంబుదంబులు = మేఘములు, కేశంబులందున్ = వెండ్రుకలయందును సర్వాంగసంధులందును = దేహములోని కీళ్ళయందన్నింటను, ఉదర దేశములందున్ = కడుపునను, దేవదేవున్ = దేవతలకు దేవుని, తోయాత్మున్ = జలరూపుని.

తా॥ మేఘములే కేశములుగాను, నదులే శరీరమందలి కీళ్ళుగాను, సముద్రములే కడుపుగానుగల దేవదేవుఁడైన దేవకీపుత్రుఁడగు కృష్ణుని ధ్యానించెదను.

(15) వదనబాహు ఊరుపదములు = నోరు, బాహువులు, తొడలు, పాదములు, విప్రరాజ వైశ్య శూద్రులకును = (వరుసగా) బ్రహ్మ క్షత్రియ వైశ్య శూద్రజాతుల వారికి, సంప్రభవదేశములుగన్ = పుట్టుచోట్లుగా, వెలుఁగుచుండు = ప్రకాశించు, అమ్మహామూర్తిన్ – ఆగొప్పరూపంబుఁగలవానిని, విభవదీప్తున్ = ప్రభుత్వముచే వెలుఁగువానిని, వర్ణాత్మకుని – జాతిస్వరూపుని.

(16) మాసర్తు అయన అబ్దమయ ఉద్భాసితరూపుఁడై = నెల, ఋతువు, అయనము, సంవత్సరము అను కాలముల రూపముచేఁ బ్రకాశించురూపముఁగలవానిని, యోగిభోగ్యంబులున్ = యోగులచే ననుభవింపఁదగిన శక్తి గలవానిని, కాలాత్మున్ = కాలస్వరూపుని.

(17) మునిదివిజ ఆదిలోకనుతులు = మునులు, దేవతలు, మొదలగుజనులు, అనంతుఁడు = అంతములేనివాఁడు, పెనుపుఁబొందెను = వృద్ధినొందిన, శేషాత్మున్ = ఆదిశేషావతారుఁడయిన, భక్తవిభవవిధాయిన్=భక్తులకుఁగల్మినొసఁగు,విష్ణున్,వినుతింతున్. దేవతా మునిమనుజులచే ననంతుఁడని కొనియాడఁబడుచు, భూమికాధారుఁడై మోయుచున్న యాదిశేషావతారుఁడయిన భక్తప్రియుఁడగు విష్ణువును ధ్యానించెదను.

(18) పండ్రెండుగురు ఆదిత్యులు, ఏడ్వురు మరుత్తులు, ఎనమండ్రుగురు వసువులు, ఏకాదశ రుద్రులు మొదలగు వేల్పులందఱెవాని కవయవరూపులుగా చెప్పఁబడియున్నారో, అట్టి దేవాత్ముఁడైన వెన్నుని స్తుతించెదను.

(19) తానన్నింటియందు నుండి, అన్ని తనయందునుండఁగా, అన్నింటినిఁ దన యాజ్ఞచే నడిపించుచునుండు యాదవశ్రేష్ఠుఁడగు సర్వాత్మయైన కృష్ణుని ధ్యానించెదను.
ఈక్రింది 10 పద్యములచే దశావతారముల ధ్యానించుచున్నాఁడు.

(20) మత్స్యావతారంబెత్తి పాతాళంబున దాఁపఁబడియున్న వేదముల నన్నింటినిఁ దెచ్చి బ్రహ్మకొసఁగి, దేవతలచేఁ బొగడ్తఁగాంచిన మత్స్యావతారుఁడగు విష్ణువును ధ్యానించెదను అని తా॥ (ఇందు మత్స్యావతారము వర్ణింపఁబడినది)

(21) అమృతమథనమునన్ = అమృతమునకై సముద్రమును జిలికినప్పుడు, మంథనగము = కవ్వపుఁగొండను, లీలోద్ధరణకేళిన్ = వేడుకతో నెత్తెడివిలాసముతో, సురసంఘమునకు = వేల్పులగుమికి, అమేయున్ = ఎంచరాని, కూర్మాత్మున్ = తాఁబేటిరూపుతో నున్నవానిని, అంబుజాక్షున్ = కమలములవంటి నేత్రములుగలవానిని.

(22) దంష్ట్రి = కోఱ, సగిరి కాంతారంబున్ = పర్వతములతోను అడవులతోను గూడ, క్రోడాత్మున్ = వరాహరూపుని, సమ్యగ్భక్తిన్ = చక్కనిభక్తితో.

తా॥ హిరణ్యాక్షుఁడు భూమిని చాపగాఁజుట్టి పాతాళంబున కెత్తికొనిపోవఁగా, వరాహరూపంబెత్తి తనముట్టెతో నాభూమినిఁ బైకెత్తి యథాప్రకారంబుగ నిల్పిన వరాహావతారుం డగు శౌరిని ధ్యానించెదను.

(23) నారసింహవపుశ్శ్రీగౌరవము = నరసింహస్వరూపముయొక్క గొప్పతనము, ఖరనఖరములన్ = వాఁడిగోళ్ళతో, దీప్తమూర్తిన్ = తేజరిల్లు శరీరముతో, వఱలు=ప్రకాశించు, ఆత్మభవుని=తనంతటఁబుట్టినవానిని, (నరసింహావతారమువర్ణింపబడెను)

(24) ఉద్దామబలున్ = సాటిలేనిబలముఁగలవానిని, త్రైలోక్యాక్రాంతిన్ = ముల్లోకములను గొల్చుటచేత, పేర్చిన = హెచ్చిన, అద్భుతధామున్ = ఆశ్చర్యకరమైన తేజస్సుఁగల, క్రాంతాత్మున్ = (వామనరూపముచే బలివియాచించి పుడమిని మూఁడడుగులచేఁ గొల్చినట్టి విష్ణుమూర్తిని, (వామనావతారము వర్ణింపఁబడెను.)

(25) పరశురాముఁడను పేరుతో జమదగ్ని మునీంద్రునకుఁబుట్టి పుడమినిఁగల క్షత్రియుల నందఱను ఇరువదియొక్కమాఱు దండెత్తి రూపుమాపిన విష్ణుమూర్తిని ధ్యానించెదను.

(26) క్షత్రాత్మున్ = క్షత్రియత్వమే రూపముగాఁగలిగిన (రామావతారము వర్ణింపఁబడెను.)

(27) హలముసలధరునిన్ = నాఁగేలు, రోఁకలి యాయుధంబులుగాఁ గలవానిని, కరుణానిలయహృదయున్=దయకుఁ బాత్రమైన మనస్సుఁగలవానిని, రౌహిణేయున్ = రోహిణికిఁబుత్రుని, సితాంగున్ = నల్లనిమేనుఁగలవానిని, జలదనిభాంబరున్ = మేఘముతో సమానమైన (నల్లని) పుట్టమును గట్టినవానిని, శౌర్యధనున్ = పరాక్రమమే ధనముగఁ గలవానిని, భోగాత్మున్ = భోగమే స్వరూపముగాఁగలవానిని, ఈశున్ = సకలమునకు ప్రభువయిన, రామున్ = బలరామావతార మెత్తిన, (బలరామావతారము వర్ణింపఁబడె.)

(28) యదువంశంబునన్ = యాదవకులంబున, క్రీడార్థము = విలాసమునకై, దుర్మదదైత్యావళిన్ = గర్వితులైన రాక్షసుల సమూహమును, కూల్చి = సంహరించి, పార్థునకున్ = అర్జునునకు, (పృథ = కుంతి - ఆమెయొక్క కొడుకు, పార్థుఁడు) త్రైలోక్య సమ్మదము ఆరంగన్ = ముల్లోకములవారికి సంతోషము హెచ్చునట్లు, దేవ

మునిసన్నుత ఉద్ధతిక్ = దేవతలు, మునులుచేయు గౌరవముయొక్క యతిశయముతో, అం బుజనాభుక్ = కమలము నాభియందుఁ గలవానిని, (కృష్ణావతారము వర్ణితము.)

(29) కలికాలచలితధర్మము = కలియుగంబునఁ జెడిపోయిన సత్కర్మముల ను, తురగవాహనుక్ = గుఱ్ఱమునెక్కినవానిని, మ్లేచ్ఛులక్ = నీచజాతియందుఁ బుట్టి నవారిని, కీటడచు = నాశముచేయు, శుభచారిత్రుక్ = మంచినడవడిఁగలవానిని, (క ల్క్యవతారము వర్ణితము.)

(30) క్షరములు = నశించునవి, భూతసంఘంబులందుక్ = భూతముల గుంపు నందు, అక్షరస్వరూపుఁడై = నాశములేని రూపముఁగలవాఁడై, సకలబుద్ధివృత్తిసాక్షిక్ = అందఱు జనులబుద్ధియొక్క నడతకు సాక్షిగానుండు, సాక్ష్యాత్ముక్ = సాక్షిస్వరూపుని, అస్పందబోధఘనుక్ = నిశ్చలజ్ఞానముచే గొప్పవానిని, (సాక్షిస్వరూపము వర్ణితము.)

(31) పరమేశ = అన్నిటికిఁ బ్రభువా, పుణ్య = పరిశుద్ధుఁడా, సుబ్రహ్మణ్య = బ్రహ్మజ్ఞానులకు జక్కఁగాఁ గాపాడువాఁడా, భక్తవత్సల = భక్తులందుఁ బ్రేమగలవాఁడా, మహాదేవ = దేవతలకుఁ బ్రభువా, విశ్వప్రకాశ = అన్నిటఁ దేజరిల్లువాఁడా, శరణు = రక్షింపుము, హృషీకేశ = అందఱిమనస్సుల నెఱిఁగినప్రభువా, వరద = వరములొసఁ గువాఁడా, నారాయణ = జ్ఞానస్వరూపుఁడా, రాజీవనయనా = కమలములవోలు కన్నులు గలవాఁడా. హిరణ్యనాభ = బంగారపునాభిఁగలవాఁడా, అఖిలలోకనమస్కృతఅంఘ్రిసర సీరుహా = సకలజనులచే నమస్కరింపఁబడిన కమలములవంటి పాదములుగలవాఁడా, య జ్ఞాంగ = యజ్ఞస్వరూపుఁడా, అచ్యుత = నాశరహితుఁడా, అమృతరూప = అమృ తమే రూపంబుగాఁ గలవాఁడా = చల్లనివాఁడా యనుట, అతసీకుసుమవర్ణ = నల్లయ గిసెపూవువలె నల్లనైన దేహచ్ఛాయఁగలవాఁడా, పీతాంబరము = పచ్చనిపట్టువస్త్రమును, వినుత మంగళాయతనము = కొనియాడఁబడినవాఁడవు = శుభములకుస్థానమైనవాఁడవు.

(32) ఎమ్మిక్ = ఎమ్మెయిక్ = ఏవిధముగా, మధురిపుఁడు = మధువను రాక్షసునకు శత్రువు - చంపినవాఁడు, ఉద్యన్మంగళము = వృద్ధినొందుచున్న శుభ ము, విహంగమధ్వజుఁడు = గరుడధ్వజుఁడు.

(33) సత్యము, వేదములు, తపస్సు, ఇవియన్నియు నారాయణునికి నధీనము లు గనుక నారాయణుని సేవించువారి కన్నియుఁ గలుగునని తా॥

(35) శరణాగతుఁడను = శరణుచొచ్చినవాఁడను, పరమపదవి = ఉత్తమ స్థానము = మోక్షము.

(36) జనిస్థానము = పుట్టుచోటు, జననరహితునిక్ = పుట్టుక లేనివానిని, సామ్నాయాధ్వరార్చితుక్ = స్తోత్రరూపమైన యాగముచేఁ బూజింపఁబడినవానిని, సు ష్టుజనమునక్ = నాసేవచేత,

అర్జునుఁడు పరమశివుని స్తోత్రము చేయుట.

శ్రీకంఠ = కాలకూటమను విషమును కంఠమునందుఁ దాల్చినవాఁడా, లోకేశ = లోకములకుఁ బ్రభువా, లోకఉద్భవస్థానసంహారకారీ = లోకములయొక్క - పుట్టించుట, కాపాడుట, సంహరించుట - సృష్టిస్థితిలయములను జేయువాఁడా, పురారీ = త్రిపురములను ధ్వంసముచేసినవాఁడా, మురారిప్రియా = విష్ణువునకుఁ జెలికాఁడా, చంద్రధారీ = బాలచంద్రుని కళను దాల్చినచంద్రమౌళీశ్వరుఁడా, మహేంద్రాది బృందారకానంద సందోహ సంధాయి = ఇంద్రుఁడు మొదలగుదేవతలకు సంతోషాతిశయమును గలుగఁజేయువాఁడా, పుణ్యస్వరూపా = పరిశుద్ధమూర్తీ, విరూపాక్ష = మూడుకన్నులు గలవాఁడా, దక్ష అధ్వరధ్వంసకా = దక్షునియాగంబు పాడుచేసినవాఁడా, నీదైనతత్వంబు = నీస్వరూపమును, భేదించి = చీలఁదీసి = ఎఱిఁగి, బుద్ధిన్ = మనస్సునందు, ప్రధానంబు = ముఖ్యము, విజ్ఞానము = శాస్త్రవిచారణము, అధ్యాత్మయోగంబు = పరబ్రహ్మనుగూర్చినధ్యానము, సర్వక్రియాకారణంబు = అన్నికార్యములకు సాధనము, ఈశాన = శంకరుఁడా, సర్వేశ్వరా = అన్నింటికి నియామకుఁడా, శర్వ సర్వజ్ఞ = అన్నియు నెఱిఁగినవాఁడా, సర్వఆత్మకా = సర్వస్వరూపుఁడా, నిర్వికల్పప్రభావా = చలనములేని మహిమతోఁ గూడినవాఁడా, భవానీపతీ = పార్వతీశుఁడా, లోకత్రయీవర్తనంబున్ = మూడులోకంబులయొక్క యునికిని, మహీ...తోయంబులన్ చేసి - మహీ = భూమి, వాయు = గాలి, ఖ = ఆకాశము. ఆత్మ = జీవుఁడు, అగ్ని = నిప్పు, సోమ = చంద్రుఁడు, అర్క = సూర్యుఁడు, తోయంబులన్ = ఉదకము అను నీయెనిమిదిమూర్తులచేత, సంసారచక్రక్రియా యంత్రవాహుఁడవు = సంసారమనెడి చక్రముయొక్క పనియగు తిరుగుటయను కార్యమును జేయు యంత్రమును నడపువాఁడవు, ఐతి = ఐతివి, నిత్యంబు = ఎల్లప్పుడు, అత్యంత యోగస్థితిన్ = ముగింపులేని ధ్యాననిష్ఠచేత, నిర్మల...కారుల్ - నిర్మల = ఒచ్చెములేని, జ్ఞాన = తెలివియనెడి, దీప = దీపముయొక్క, ప్రభా = కాంతులయొక్క, జాల = గుంపుచేత, విధ్వస్త = అడఁచఁబడిన, నిష్పార = ఉపయోగములేని, సంసార = సంసారమునందలి, మాయా = మోహమనెడి, అంధకారులు = చీఁకటిగలవారు - (దీపముయొక్క వెలుతురుచేఁ జీకటినిఁబోఁగొట్టునట్లు, జ్ఞానముయొక్క సహాయముచే సంసారమోహమును బాసినవారు.) జితక్రోధరాగాదిదోషుల్ = కోపము, రాగము, ద్వేషము మొదలగు దోషములను గెల్చినవారు, యతఆత్ముల్ = మనస్సును జయించినవారు, (అగు) యతిఇంద్రుల్ = మునిశ్రేష్ఠులు, భవ...భూతిన్ - భవత్ = మీయొక్క, పాదపంకేరుహ = కమలంబులంబోలు పాదములయొక్క, ధ్యాన = చింతనమనెడి, [illegible]ధారా = [illegible]ధారలయొక్క, అనుభూతిన్ = త్రాగుటచే, సదా = ఎల్లప్పుడు, తృప్తులైరి = సంతోషపడినవారలైరి. అత్యయా = నాశము

తేజోవాఁడా, భక్తసేవ్యా = సజ్జనులచేఁ గొల్వఁబడినవాఁడా, భట్టారకా = ప్రభువా, భార్గవ...భోనా = జమదగ్ని, అగస్త్యుఁడు, భృగువుఁడు, మొదలగు మునులందఱు చేయు స్తోత్రములందు గమనముంచి వినువాఁడా, లలాటేక్షణాగ్నిభస్మీకృతానంగ = నొసటియందలి నేత్రమందలి యగ్నిచే బూదిచేయఁబడిన మన్మథుఁడుగలవాఁడా=మన్మథుని నొసటికంటిచిచ్చుచే బూదిసేసినవాఁడా, భస్మలిప్తాంగ = ఒడలంతయు బూది పూసికొన్నవాఁడా, గంగాధరా=గంగను దాల్చినవాఁడా, నీప్రసాదంబునన్ = నీయనుగ్రహమువలన, సర్వగీర్వాణగంధర్వులున్ = వేల్పులందఱును, గంధర్వులును, సిద్ధ...అదులున్ = సిద్ధులు, సాధ్యులు, నాగేంద్రులు, అసురేంద్రులును, శాశ్వత ఐశ్వర్య సంప్రాప్తులైరి = తఱుఁగని కలిమిని బొందినవారలైరి, విశ్వకర్తా=ప్రపంచమును సృజించినవాఁడా, సురఅభ్యర్చితా = దేవతలచేఁ బూజింపఁబడినవాఁడా, అభ్యర్థితంబులు= కోరికలను, కారుణ్యమూర్తీ = దయాస్వరూపుఁడా, త్రిలోకఏకనాథా = ముల్లోకంబులకు ముఖ్యరక్షకుఁడా, తే=నీకొఱకు, నమః=నమస్కారము.

దైవము.

(1) ఆర్యులకున్ = మంచివారికి, విహీనత = లేమిడి, అనార్యులకున్ = దుష్టులకు, ఉన్నతి = కలిమి, అవినీతుఁడవు = న్యాయముఁ దప్పినవాఁడవు, అరులు = శత్రువులు, విధాతా = ఓబ్రహ్మదేవుఁడా.

(2) మిత్రసంపన్నుఁడు = సహాయులతోఁ గూడినవాఁడు, అమిత్రుల్ = శత్రువును, చలము = పట్టుదల

(3) దొరకొని = ప్రయత్నపూర్వకముగా, అర్థిన్ = కోరికతో, వెరవు= దారి, ఎడలి = తొలఁగి, తత్పరిణతిఫలము = దానిముగింపునందుఁ గలుగు ప్రయోజనము, ధర్మవిధిజ్ఞుల్ = న్యాయశాస్త్రపద్ధతుల నెఱిఁగినవారు.

(4) అవనీశులకున్ = రాజులకు, క్షయాన్ = యుద్ధమునందు, (కయ్యమునన్ - అనియుండవలెను ఉభయలు పరంబులగునపుడొకానొకచో ముగాగమంబునకులోపంబును దత్పూర్వస్వరంబునకు దీర్ఘమును విభాషనగు = కయ్యానన్ అనియాయెను.)

(5) అంతకుఁడు = యముఁడు, ఆసన్నుఁడు = దాపుననుండువాఁడు, తద్ద = మిక్కిలి, సుస్థిరముగా = శాశ్వతముగా, ఎడయన్ = తొలఁగిపోవునట్లు.

(6) తెగుదల = తుదము= ముగింపు, ఏతెరకున్నన్=రాకయుండునా? (ఉండకుండునుదానికి సంగ్రహరూపము ఉన్నె) కాలపర్యయమునన్ = కాలముయొక్క చుట్టుటచేత, ఉడుగున్ = అణఁగిపోవును

(7) శత్రుసూదన = పగతురను జంపువాఁడా, విధికాలఅవాప్తిన్ = దైవ సమయము వచ్చుటకు, తనుసద్భావముల=తనుగొప్పతనములు, అట్టివికాని=తప్పింపఁజాలని.

(8) చెట్టమాటలు = దుష్టులపలుకులు, వెలిగాని తెరువు = న్యాయశాస్త్రములకు [illegible]రి, తగవులు = న్యాయములు, కర్జములు = (పని) కార్యములు, అవినీతులు = అన్యాయపుఁ బనులు తా. మనుజులకుఁ గావలసిన సమయమునందు దుష్టులపలుకులచే న్యాయప్రమాణములుగాను, చెడ్డవారలచే మంచివారలుగాను దోఁచును.

(9) దూఱఁబడుట = ఒక్కరిచే నిందింపఁబడుట, తగి = దానము, ఎడనెడన్ = అప్పుడప్పుడు, ఒకటివెంబడి నొకటి.

(10) పాళ్ళుగన్ = భాగములు, ఆధి...సమన్వితములు. ఆధి = మనస్సునఁ బుట్టెడు విచారములతోను, వ్యాధి = దేహమునఁబుట్టెడు రోగములతోను, జరా = ముదిమితోను, సమన్వితములు = కూడినవి, చేటు = మరణము, అరయన్ = విచారింపఁగా, సహజము = స్వాభావికము.

(11) చందము = రీతి, ప్రమోదము = సంతోషము, ఖేదము = దుఃఖము. పర్యాయంబునన్ = వరుసగా.

(12) లావు = సత్తువ, వెరవు = నేర్పు, కర్షణము = దున్నుట = సాగుబడి. పౌరుషంబునకున్ = పురుషుని ప్రయత్నమునకు, తోడుపాటు = సాయము, వలయుఁగా = కావలయును.

(13) హితులు = మేలుఁగోరువారు, అనుమతంబుగన్ = ఇష్టముగా, జగతీసురవర = బ్రాహ్మణోత్తమా, (భూమివేల్పులలో శ్రేష్ఠుఁడా) విధిసహాయత్వంబున్ = దైవానుకూలత.

(14) ప్రగ్గఁగన్ = తగ్గుట, చవులన్ పొరయుట = రుచిఁగలిగియుండుట, అరుచంబు = రుచిలేనిది, పెరయుట = చేయుట, పాయన్ = తొలఁగుట, పదార్థనికర నైజము = వస్తువుల సముదాయమునకు నేర్పడినది.

(15) నరవర = నరులలో మేటి, సరసాన్నంబులు = మధురాహారములు, పరిమళ సద్వస్తువులు = సువాసనఁగల వస్తువులు, పరమశయన విస్తరములు = మేటిపాన్పులు, ఆసనములు, కాలాధీనతన్ = దైవాధీనతచేతను, (దేవుని యిష్టముచొప్పున,) వానిన్ నమ్మమియ ఊహన్ = (ఈపదార్థములు సతములుగావు) గనుక వీనిని శాశ్వతములని నమ్మకుండుటయే యుక్తము.

(16) నేర్పరి = బొమ్మలాటకాఁడు, కడంగి = పూని, కాప్పము = చూడ్కుము, కాలసమర్పితకార్యకరులు = దైవమునకులోఁబడిన పనులనుజేయువారు.

(17) దుష్కృతంబు = పాపకార్యము - (దుస్ - కృతంబు = చెడ్డపని,) రహస్యంపుఁ గార్యము (రహస్యము + కార్యము - ంపుఆగమము = రహస్యంపు + కార్యము - ద్రుతాంతకార్యము = రహస్యంపుఁ గార్యము.)

(18) (మీను - బహువచ, మీలు, ఇట్లు పేను, చేను,) [illegible] = అత్తిపండుననుండు, మశకము = దోమ, ప్రకృతిన్ = మాయయందు. [illegible]

ముగా, వేర్పాటు = మాయకంటె వేఱని, అలవఱిచిన = అభ్యాసముచేసిన, అవ్యయత్వము = నాశము లేకుండుటను = మోక్షమును.

(19) చేవ = దేహబలము, అలఘుమతీ=గొప్పబుద్ధిఁగలవాఁడా, అగుకాలమునన్ = దైవానుగ్రహము గలిసి వచ్చినప్పుడు, కాలవిపర్యయకలనంబునన్ = దైవమువిపరీతమైయుండునప్పుడు, బుధులకున్ = ఇదినిత్యము ఇదియనిత్యమను బుద్ధిఁగలవారికి, ఉబ్బును = (సంపద వచ్చినప్పుడు) సంతసమును, కలఁకయున్ =(కలిమిపోయినప్పుడు) విచారపడుటయు, (తత్త్వజ్ఞులు సర్వసమములని తా.)

(20) సారపుసిరిచేటు = గొప్పసంపదకు నాశము, శ్రీరాక = కలిమివచ్చుట, దైవముకారుణ్యము = భగవంతునిదయ, గాఢవివేకా = జ్ఞానముఁ గలవాఁడా.

(21) ఎరవు = రెండు మూఁడుదినములు వాడుకొనుటకై యడిగితెచ్చుకొన్న యితరులసొమ్ము, సతము = శాశ్వతము (తనదేహమే మానవున కెరవుదెచ్చుకొన్న సొమ్ము వంటిదిగనుక, మనుష్యుఁ డొరులకై చింతపడుట తగదు. దానివలనఁ జింతపడుటయే దక్కునని తా.)

(22) చుట్టలు = బంధువులు (రూపాం - చుట్టములు, చుట్టాలు) మనికి= జీవించుట.

(23) కాలయుక్తిన్ = దైవసాహాయ్యముచేత, చూవె = సుమీ, కర్త=అధికారి=చేయువాఁడు.

(24) నాకఈశ = ఇంద్రుఁడా, శత్రుత్వము = పగ, పాకమునకున్ = అనుభవమునకు, వృక్షఫలవిధమునన్ = చెట్లకుఁబండువలె, రజ్జుపలుకులు= చెడ్డమాటలు.

(25) కాలము = దైవము, అప్రమాదవర్తనము = ఏమఱుపాటులేనినడవడి, (గలది) అధికప్రమాదసంగమత్తులు=ఎక్కువ యజాగ్రత్తతోడికూడిక చేమైమఱచినవారు, భంగపడరు = అవమానపడరు.

(26) చిదురలు = భాగములు, అలవడఁ బొదివి = ఆక్రమించుకొని, వశ్యులన్= లోఁబడ్డవారిని.

(27) కల్లోలిని = ఏఱు, (గొప్పయలలుగలది అనివ్యు. అర్థము.) గిరిన్ = కొండను, లోభ...ములన్ - లోభ = పేరాస, క్రోధ = కోపము, అశీలత్వ= చెడునడవడి, కామ = కోరిక, భయములన్ = వెఱపులందు, (ద్వంద్వసమా.)

(28) వెసన్ = శీఘ్రముగా, మూఢచిత్తత్వమునన్ =అజ్ఞానముగలుగుటచేత,

(29) భావఅభావంబులు = ఉండుటను లేకుండుటను, కర...కముంబోలెన్, కరతల = అఱచేతియందు, శోభిత=ప్రకాశించు, ఆమలకముంబోలెన్ = ఉసిరికకాయవలె.

(30) కాలగతి = దైవముపోకను, అంతరంగమునకున్ = మనస్సునకు, ఆత్మమయత్వఆలంబనము = అంతయుబ్రహ్మమేయనుతలంపుగలుగుట, తత్ అతీనుఁడు = ఆ బ్రహ్మానందలయమునొందినవాఁడు, అక్షోభ్యుఁడు = కలఁతపెట్టనలవికానివాఁడు.

(31) ఆపత్ప్రాప్తత = ఇడుములపాలఁబడుట, సంపద = కలిమి, విధాతాజ్ఞన్ = భగవంతునియాజ్ఞచే, తతిన్ = ఆదనువచ్చినప్పుడు (దేవునియనుగ్రహమునఁగలిగినప్పుడును)

(32) ఆతనిసంకల్పనమునన్ = ఆదేవునిసంకల్పముచేత, ప్రాప్తమైనది = తనకు దేవుఁడిచ్చునది, గీర్వాణముఖ్యా = వేల్పులఱేఁడా, (గీః - బాణోయేషాంతే=వాక్కులే బాణములుగాఁగలిగినవారు.)

(33) ఆవశ్యమును = తప్పక, సుర ఇంద్రా = దేవేంద్రుఁడా (గుణసంధి)

(34) అతిచంచలము = మిక్కిలి యస్థైర్యము, సంపత్ప్రతతులు = ఎక్కువ భాగ్యములు

(35) తా. తగినవేషముతో లోపలికిఁజొచ్చి తనయోగ్యతకుఁ దగినచోటునందుఁ గూర్చుండి, సమయమునుగనిపెట్టి రాజును గొల్చినవాఁడు రాజపూజితుఁ డగును.

(36) విధివిధానములు = ధర్మశాస్త్రమందలిచట్టములు, అప్రమాణములు = నిక్కములుగావు, దురాత్మకులకున్ = చెడ్డవారికి, భూనాథా = ఱేఁడా, ధర్మతత్త్వయుక్తిన్ = ధర్మముయొక్క కలరూపుతోఁగూడికచేత, (ధర్మశాస్త్రపద్ధతుల నెఱిఁగినద్వారముగనుక.)

(37) హాని = చేటు, దైత్యులు = రక్కసులు. ఉబ్బుదురు = గర్వింతురు, హీనతన్ = దక్కువదశను, వేల్పులు = దేవతలు, సత్కులీనుల = గొప్పవంశమువారి, అంచిత = గొప్ప, ధర్మపద్ధతిన్ = న్యాయమార్గమునందు.

(38) విపర్యయమునన్ = మాఱుపాటుచే, ధ్రువము = శాశ్వతము, ప్రమోదభేదసంశీలుఁడు = సుఖదుఃఖములనుబొందుస్వభావముఁగలవాఁడు, ప్రసిద్ధపథమునన్ = వెల్లడియగుదారిని, అప్రమత్తుఁడు = ఏమఱుపాటు లేనివాఁడు.

(39) పోరులన్ = యుద్ధములందు, విస్ఫు...వంబున్, విస్ఫురిత = మిక్కిలి ప్రకాశించు, అనులేప = గంధములు, వైభవంబు = భాగ్యమును.

(40) కృషికిన్ = వ్యవసాయమునకు, దొరకొనునే = కలుగునా ? ప్రసన్నమగుదైవముచేఁతన = సంతోషపడినభగవంతునిదయచేతనే, ఫల్గునా = అర్జునా,

(41) కందమూలముల్ = గడ్డలుదుంపలు, భక్ష్యముగ...ప్రాణికిన్ = బ్రహ్మ యొకప్రాణికొకప్రాణి నెరగా నేర్పఱచియున్నాఁడుకదా.

(42) మేకొనుననుటయు = కలుగుననుటయు, సమ్మతి = ఒప్పు, ధనమూలము = భాగ్యమునకుఁగారణము, చిత్రచరిత్రుఁడు = వింతనడవడిఁగలవాఁడు, విధిచేష్ట = దైవసాహాయ్యము, తొలఁగినన్ = లేనిపక్షమునకు, గోత్రవరేణ్య = వంశములోపలనుత్తముఁడా, కరణములు = సాధనములు.

(43) వలను = నేర్పు, తనుదోషములు = శరీరములోనిచెఱుపులు, ఆర్తులకు = రోగులకు, ప్రతికూలవిధిన్ = విపరీతదైవముచేత.

(44) కుఠారపాణి = గొడ్డలిచేతఁబట్టువాఁడు, ధరణీరుహాళుల్ = చెట్లు, కుఠారము = గొడ్డలి.

(45) ప్రకాండతను = విశేషమయిన, సర్వధర్మవికల్పములను = అన్నిధర్మభేదములను, ఎడలన్ = దూరములంటె, సకలదురితములకు = అన్నిపాపములనుండి (పంచమ్యర్థమునషష్ఠి) ప్రమోదము=సంతోషము.

కర్మము

(1) విశిష్టవంశము = గొప్పవంశము, సదసద్వివేకములు = మంచిచెడ్డలనుజ్ఞానములు, నెట్టన = తప్పక.

(2) సంయోగవియోగాదిద్వంద్వములు = ఇష్టజనులతోడికూడిక, యెడఁబాటు అను జంటలను, దేహి=ప్రాణి, పూర్వ ఉదయకర్మమునన్ = ముందటిజన్మమందలి కర్మమునందు, యోగికిన్ = యోగముచేయువానికి.

(3) నెఱయన్ = తప్పక, తనువు = దేహము, తతి = గుంపు.

(4) ఇలన్ = భూమియందు.

(5) భూతములు = ప్రాణులు, అంచితాచారులకున్ = మంచి నడవడులు గలవారికి.

(6) ఎఱుంగమి = అజ్ఞానము, కార్యజాతము = పనులసమూహము.

తా. ఒకపనిని నేనునానేర్పుచేఁజేసితినని గర్వించుట యజ్ఞానము. నరుఁడు తన పనులను దానేచక్కఁబెట్టుకొనువాఁడైనచోఁదనపనులన్నింటిని చెడకుండునట్లు చేయును గదా. కావునదైవానుకూలతలేక యేపని గాదని తా.

(7) రుజల్ = రోగములు, పాయక = పోక, కర్మాధీనతన్ = కర్మము యొక్క ప్రేరణయందు.

(8) దేహవర్తనంబు = దేహముండుట, దేహపాతము = ఒడలుపడిపోవుట, దేహస్థుఁడు = దేహమందుండువాఁడు, కర్మవిహితము = జన్మాంతరకర్మముచే నేర్పఱుపఁబడిన, ఎడకున్ = చోటికి.

(10) బ్రహ్మార్పణకలనపరుఁడు = దేవుని కొప్పించుటయే ముఖ్యముగాఁ గలవాఁడు=దేవునిప్రీతిగా చేయువాఁడు, కార్యకర్మము = చేయవలసినపని, తత్వజ్ఞానము = బ్రహ్మజ్ఞానము, శమము = శాంతము.

(11) కారాకులు = పండుటాకులు. రాలినట్లు = పడిపోవునట్లు, కారు = తమంతటపడిరాలు, (కమరు - కాను - కారు రూపాంతరములు.)

(12) పురుషుఁడు = జీవాత్మ (పురుషుఁడు - శరీరమునందుండువాఁడు అని వ్యు.) అవివేకుల = మంచిచెడ్డల నెఱుఁగలేనివారలే, భుజవీర్యనిధీ = బాహుబలమునకు దావరమైనవాఁడా.

(13) పురుషోత్తమతాస్ఫురణకున్ = పురుషోత్తముఁ డనుటయను ప్రసిద్ధికి, తెరమేర = భేదము, మెయికొనున్ = అనుకూలించును.

(14) కనకబహురత్నమయపీఠమునన్ = నానావిధమణులుపొదివిన బంగారు సింహాసనమునందు, మృగాక్షులు = జింకకన్నులవంటికన్నులుఁగలవారు, ఆలవట్టంబులు ఇడఁగన్ = ఒకదినుసువిసనకఱ్ఱలతో వీవఁగా, కంకపత్త్రపవనహతుఁడు = గ్రద్దఱెక్కలగాలిచేఁ గొట్టఁబడినవాఁడు.

(15) పాటింపఁడు = లక్ష్యముసేయఁడు, విని...నుచితోక్తుల్ = గ్రహచారముపట్టినవానికి మంచిమాటలు రుచింపవని తా. (అర్థాంతరన్యాసాలంకారము.)

(16) అనఘుఁడు = తప్పులులేనివాఁడు.

(17) తోపలు = కలువలు, సకుసుమఫలభావము = పువ్వులుపండ్లుగలిగియుండుట, మదయుతములు = క్రొవ్వుతోఁగూడినవి. కాలకలితముల్ = దైవముయొక్క పనులు.

(18) చింతాకలుషము = దుఃఖమనెడిపాపమును, సంతోషామృతము = సంతోషమనెడిరసమును, ఆని = త్రాగి, సంశుద్ధుఁడు=పరిశుద్ధుఁడైనవాఁడు.

(19) పెడఁగులు = మూర్ఖులు, విపులభవాంబుధిన్ = విస్తారమైనసంసారమనెడి సముద్రమునందు, అంబుధి= వ్యు. విస్తారజలముఁగలది.

(21) తొలుమేనన్ = పూర్వజన్మమందు, పురాకృతవృద్ధసేవలన్ = జన్మాంతరపుణ్యమువలనను, పెద్దలకుశుశ్రూషలు చేయుటవలనను.

(24) నిష్ప్రయత్నకలితఉద్భూతిన్ = ప్రయత్నములేకుండవచ్చిన పుట్టుకచేత

(25) కర్మఫలప్రాప్తికిన్ = పుణ్యపాపకర్మములఫలములు బొందుటకు, ఆర్తను = నొచ్చినదానను, విధిచేతన్ = కర్మవశమువలన.

(26) భూరిసుఖప్రకృతి = ఎక్కువసౌఖ్యానుభవము, పటుదైన్యదుఃఖము= హెచ్చుదీనతతోఁగూడిన విచారము, దేహికిన్ = ప్రాణికి.

తల్లిదండ్రులు, గురువు.

(2) ఇడుములన్ = కష్టములను, పట్టితోడన్ =బిడ్డతోడ, అంబ=తల్లి(వికృతి) అమ్మ. వ్రేఁగు=భారము. తృణీకృత్కారముకంటె = గడ్డిపోఁచకంటె, కరము=మిక్కిలి, తలఁచున్ = కృశింపఁజేయును.

(3) ఆర్మిలి = ప్రేమ

(4) మాతృవియోగము = తల్లినిఁబోఁగొట్టుకొనుట.

(7) కలవాఁడు = భాగ్యవంతుఁడు, లేనివాఁడు = దరిద్రుఁడు, పాపిష్ఠుఁడు= పేర్పుఁగలవాఁడు, జననికలిమి=తల్లియుండుట.

(8) దశగుణంబులు = పదిరెట్లు, శ్రుతులన్ = వేదములందు.

(10) కరచరణ ఆదిసంఘటిత కాయము సంజననంబు = చేతులు కాళ్ళు మొదలగు నంగములతోఁ గూడిన దేహమునకుఁ బుట్టుకోటు, దుర్భరము = మోయరాని, నిజదేహచింతపై = తనదేహముమీఁది విచారమునందు, భరము = ప్రేమ

(11) ఆగమము = వేదము, తనువిషయము = స్థూలశరీరమునకు మాత్రము సంబంధించినది, అజరామరంబు = ముదిమి చావులులేనిది, దివ్యము = ఉత్తమము.

(12) అనహంకారనిగూఢభావనఆరాధ్యము = తానను దిలేక నిశ్చలమైన ధ్యానముగలవారిచేఁ బూజింపఁ దగినవాఁడు, నిష్పంకము = అడుసులేనిది, అశీతము = చల్లనిదిగానిది, అనుష్ణము = వేఁడిమిలేనిది, శంకరము = సుఖమునిచ్చునది, తృషాహరము= దప్పినిఁ బోఁగొట్టునది

(13) ఒలసినేఁ = సంభవించినచో, ప్రాయశ్చిత్తస్థితులు = ప్రాయశ్చిత్తముల నెఱిఁగినవారు, పాతురు = పోఁగొట్టరు (తల్లిదండ్రులు,గురువువీరివిషయమున నొక పాపకార్యంబుచేసిన, దానికిఁ దగిన ప్రాయశ్చిత్తమే లేదని తా)

(14) ఆరాధనము = పూజ, సువృత్తము = మంచినడవడి, శాంతి = లోపలిదగు మనస్సునణఁచుట, దాంతి = వెలుపలి యింద్రియముల నణఁచుట.

(15) ఆననకున్ = బ్రహ్మదేవునికి.

పుత్త్రుఁడు

(1) ఎదలోన్ చేకొనఁడు ఏనిన్ = మనస్సునఁ బెట్టఁడేని.

(3) సుతులవలని నెయ్యము= బిడ్డలమీఁది ప్రేమ, సుతరహితులకున్= బిడ్డలు లేనివారికి, ఏపొయిని = ఏరీతిగాను.

(4) అనూనముగాన్ = కొఱఁతలేకుండ, అక్షయగతులన్ = నాశములేని లోకములను.

(5) విపరీత ప్రతిభాషలు = విరుద్ధపుఁబలుకులు, గాత్రపరిష్వంగ సుఖము = దేహాలింగనమువలని సంతసము, ముక్తాహార = ముత్యాల సరములు, కర్పూరసాంద్ర = పచ్చకర్పూరముచే దట్టమైన, పరాగ = చందనముయొక్క, ప్రసరము = వ్యాపించుట, చంద్రజ్యోత్స్న = వెన్నెల, హృద్యము = ఇష్టము, శీతము = చల్లనిది.

తోఁబుట్టువులు.

(1) వెలుఁపు = భయము, అనుజన్ములు = తమ్ములు, (వ్యు. వెంబడిపుట్టినవారు) సిరికిన్ = కలిమికి, పట్టు = తావు, ఉజ్జ్వలులు = ప్రసిద్ధులు.

(2) వనిత = భార్య, పాత్ర = మనుమఁడా.

(3) అప్పన్ = అక్కను, చన్నుఁగుడిపి = పాలిచ్చి, సౌజన్యనిధీ = సుగుణములకు రాశియైనవాఁడా

(4) వెంగలి = మూర్ఖుఁడు, కార్యజ్ఞాననిరూఢిన్ = కార్యనిశ్చయము సేయుతెలుఁగు, అవనీనాథా = భూమి నేలువాఁడా

——(*)——

సత్పురుషులు, సత్పురుష ధర్మములు.

(1) ఎఱుక = జ్ఞానము, కఱచుచున్ = నేర్చుకొనుచు, గోష్ఠి = కూటము, సమంజసబుద్ధిన్ – మంచితెలివితో

(3) శోకభయస్థానములు = చింతయు, భీతియుఁ గలిగించుచోటులు, విహీనవివేకులు – జ్ఞానము లేనివారు, ఆకులతన్ = కలవరపాటును

(4) శారీరమానస మహాదారుణ దుఃఖములన్ చేసి = శరీరమునకు మనస్సునకు సంబంధించిన కడు భయంకరములైన వ్యసనములచేత, ఘోరతర = ఎక్కువ చెడ్డ, అమలినబుద్ధిన్ = మంచితెలివితో

(5) తలంపమి = ఎంచకుండుట, సద్ధర్మాత్ముఁడగుట = మంచిపనులుచేయు స్వభావముఁ గలిగియుండుట, చేకొని = గ్రహించి

(6) సాహసంబు = తెగువు, సామఆదిఉపాయయుక్తిన్ = మంచిమాటలు చెప్పుట మొదలగు నుపాయములను బ్రయోగించుటను, యథోచితముగ = సమయానుసారముగా

(7) వరలు = ముదిమిచే నెఱసిన వెంట్రుకలు, జ్ఞానవృద్ధుఁడు = జ్ఞానముచే వయసు మీఱినవాఁడు.

(8) అనహంకృతులు = అహంకారము (తాననుట) లేనివారు, అనసూయులు = ఓర్వలేమి లేనివారు, సంగవిహీనులు = ఆశలులేనివారు, అధ్యాత్మవిదుల్ = బ్రహ్మజ్ఞానము నెఱిఁగినవారు, ఘనతత్వ ఆత్మకులు = పరబ్రహ్మ స్వరూపులు

(9) తపోజ్ఞాన అహింసలు = తపస్సుచేయుట, తెలివి, భూతదయయును, మున్నయము = నారూపములు.

(10) సతతోపవాస నియమవ్రతంబులన్ = ఎడతెగని మొక్కుబడులు, ఉపవాసములు, నోములు వీనిచే, ఏకపత్నీవ్రతయుతుఁడనై = ఒకస్త్రీయందే ప్రేమగలవాఁడను, ఋతుకాలసేవుఁడనై – ఋతుకాలమునందే స్త్రీలం గలయువాఁడను, పంబాడ్తు తులంబున్ = దూషణ పొగడ్తలందు.

(11) ప్రబుద్ధులు = గొప్పపండితులు; నిత్యజ్యోతిర్మయుఁడు = ఎడతెగని జ్యోతిస్స్వరూపము గాఁ గలవానిని, అవ్యయుఁడు = నాశరహితుని, అద్వైతము = ఖండవడి యుండునది లేనిది.

(12) పెల్లగు = హెచ్చిన, భూత = నడచిన, భావి=నడవఁబోవు, భవ్యుం డు = గొప్పవాఁడు, అనఘ = దోషరహితుఁడా

(13) ఉపకారపరత్వమునన్ = ఒరులకు మేలొనరించుటయే ప్రధానకార్య ముగా నుండుటచేత, వారిఅలజడిన్ = వారిని దేహాకష్టమును, చూ = సుమా, ఏడుగడ యు = రక్షకుఁడు, వసుధకు = భూమికి

(14) జ్ఞాతులపోరితము = దాయాదులతోడి కలహము, గోవ్రితము నాక్ర మణము = ఆవులమంద నాక్రమించుకొనుట, ద్విపవర్గము చనువున్ = బ్రాహ్మణులతోడి సహవాసము నాశలన్ - స్త్రీలను, కతింపమి= నొవ్వఁజేయకుండుటయు, ప్రీతిన్= సంతసముతో, చనన్ = పోవునట్లు, ఇచ్చునతని పెంపు = దానము చేయువాని కలిమి

(15 , ధరన్ = భూమియందు, పరుసములు=నిష్ఠూరపుమాటలు, దురితంబులు= పాపములు, తొలఁగుటవలనన్ = విడుచుటవలన.

(16) ఒడఁబాటు = సమ్మతము, లోకనింద్యములకున్ = జనులందూరెడుప నులను, (ద్వితీయార్థమందు షష్ఠి) మీఱిన = హెచ్చిన, ఉలుకక = కదుపుమాటపడ క, పొసఁగి = చేరి, మనుట = జీవించుట

(17) ఒకటి = ఒకటైనదిబుద్ధి, రెండు = మంచిచెడ్డవియగు కార్యములు, విశ్వలయుక్తిన్ = తిరమైన యోచనతో, మూడు = శత్రుమిత్రబంధువులు, నాల్గిం టిన్ = సామదానభేదదండములు, కడున్ = మిక్కిలి, వశ్యములుచేసి = లోఁబఱ చి, ఏనిటిని = త్వక్ (చర్మము) చక్షుశ్శ్రోత్రజిహ్వాఘ్రాణము లనెడి యైదింద్రియముల ను, అఱింటిని = సంధిచేసికొనుట, యుద్ధముచేయుట, ముట్టడించుట, యుద్ధమునకుఁ ద లలుట, శత్రువులను శత్రువుల చెలికాండ్రనుండి విడఁదీయుట, కోటలలోఁ జేరుటఅను ఆఱుగుణములను, ఏడు = జూదము, స్త్రీలయందు మోహము, వేఁటాడుట, మద్యపా నము చేయుట, నిష్ఠూరపుమాట లాడుట, ఉగ్రదండనము, ద్రవ్యమును వ్యర్థముగా నెల వుచేయుట యనునవి, వివేకధనుఁడు = జ్ఞానసంపదగలవాఁడు.

(19) సన్మార్గవర్తులు = మంచిదారులందు నడచువారు, దుష్టతతి = దుర్మార్గ లగుంపు, మధ్యస్థులు = సామాన్యులు, ఉగ్గడింతురు = చెప్పుదురు.

(20) వగపు = దుఃఖించుట, కూరరు = పొందరు.

(21) తతితోన్ = సమయమువకు, మాత్సర్యమునన్ = క్రోధముతో, తెగిన పట్టి = తెట్టిచెట్టి = ఉపేక్షచేసి, దూఱన్ = నిందింపఁగా, వగచుదు=విచారపడును.

(22) ఫలభరితము = పండ్లతో నిండినది, అలఘుచరిత్రుఁడవు = గొప్పనడవడిఁ గలవాఁడా, లఘుత = చులకదనము, అగునె = తగునా

(23) సురతోన్ = కల్లుతో, అభోజ్యత్వనిరూపణనిపుణత = ఈపదార్థము భోజనము చేయరా దనుటను నిరూపించుటయందలి నేర్పు, అఖిలలోకమాన్యచరిత్రా = జనులందఱిచేఁ బొగడఁబడఁదగిన నడవడిఁ గలవాఁడా.

(24) సత్యాలాపము = నిజముపలుకుట, నిజదారసంసేవనము = తనభార్యతో ప్రధానముగాఁగల భోగము, శుచితాగోపనము = ఆచారముఁ గలిగియుండుట, అద్రోహము = కీడు తలంపమి, అవనీపాలక = భూమినేలెడువాఁడా, సర్వవర్ణనియతగుణములు = అన్నిజాతులవారి కవశ్యముగా నుండవలసిన గుణములు.

(25) బెట్టిదముగా = భయముఁ గలిగించునట్లుగా, వాదములను = నోటిజగడములను, వాణి = నోరు

(26) నిత్యశుచిత = ఎడతెగని యాచారముఁ గలిగియుండుట, శుద్ధత్యాగము = బదులు కోరనిదానము, తపస్సంపత్త్యాకృతులు = తపస్సుయొక్క కలిమియొక్క మారురూపములు

(27) ఇంద్రియవిభ్రాంతి = ఇంద్రియముల చపలతను, అఘము = పాపము, అప్రకాశముగా = గోప్యముగా, అఖిలభూతదయాళుత్వము = అన్నిజంతువులందు దయఁ గలిగియుండుట, అందఁగలరు = పొందఁగలరు

(28) వెరవు = నేర్పు, వగన్ = చింతను, పొరయఁడు = పొందఁడు, ధీరుఁడు = పండితుఁడు

(29) ఉపవాస...పరత్వంబునన్ చేసి - ఉపవాస = ఒక్కపొద్దులు, వ్రత = నోములు, సంతతఅధ్యయన = ఎడతెగని వేదపాఠము, తీర్థఉపాసన = తీర్థయాత్రలు, ఆది = మొదలగు, క్రియ = కార్యములె, ఏక = ముఖ్యముగా, పరత్వంబునంజేసి = తన్నిష్ఠానంబులుగఁ గలవాఁడగుటవలన, ఐహికము = ఈలోకసుఖము, దుఃఖప్రాయము = దుఃఖములచే నిండినది, ఆవిర్భూత భోగైకలోలుపబుద్ధిన్ - ఆవిర్భూత = పుట్టిన, భోగైక = భోగములందు మాత్రము, లోలుప = ఆశపడిన, బుద్ధిన్ = తలంపుతో, చిరపుణ్యశీలురకున్ = శాశ్వతమయిన పుణ్యస్వభావముఁ గలవారికి, అలోకదజనన్ = అన్యలోకమునందు, భూవరా = రాజా.

(30) ధర్మము = న్యాయము, పేర్మిగోరున్ = కీర్తిని, ప్రజలన్ = బిడ్డలను, సత్కర్మములన్ = మంచిపనులను, ప్రశస్తములుగాన్ = ప్రసిద్ధిగలుగునట్లు, క్రతువులన్ = యాగములు, ధర్మజ = ధర్మపుత్రుఁడా

(31) శ్రుతిని = జ్ఞానముచేతను, మన్ననన్ = గౌరవముచేతను, భృత్యబంధుతతిన్ = పనివారియు, చుట్టములయు సమూహమును, క్షాంతి = ఓర్పు, తృష్ణ = ఆశ, పరదోషకథావిముఖుఁడను = ఇతరుల నిందించుమాటలకుఁ బెడమోము పెట్టువాఁడను.

(32) కాడఁగన్ = నాటునట్లు, ఇంద్రియస్తోమదుర్మార్గవర్తనము = ఇంద్రియసమూహము చెడుదారియందుఁ జొచ్చుటను, ఏవగ = ఎట్టిచింతయు, రక్షణంబు = కాఁపు, చెనకి = సమీపించి, నొంపక = నొప్పియెత్తునట్లు చేయక, వాసవా = ఇంద్రుఁడా,

(33) లోలత = ఆశ, మదలోభనిరర్థకకోపహీనులు = గర్వము, లోభము, అకారణమైన కోపము లేనివారు, శీలసమేతులు = మంచిగుణములు గలవారు, కార్యము కాన్పు = కార్యకారణమును, పెంపుమైక చాలుట = ఉత్సాహముతో తెలియఁబూనుట. ఆత్మభర్తకున్ = తమయజమానునికి

— :(*): —

దుర్జనుఁడు, వానిగుణములు.

(1) కటికిన్ = మూర్ఖునికి, కమలగర్భునివశమే = బ్రహ్మకైనను దరమా? (కమలగర్భుఁడు - వ్యు. విష్ణువుయొక్క నాభికమలమునందుఁ బుట్టుకగలవాఁడు)

(2) సతి = పతివ్రత, గుణవతి = సుగుణములుగలది, ప్రజావతి = బిడ్డలుగలది, అనువ్రత = భర్తయొక్క యిష్టము ననుసరించినది, వనితన్ = స్త్రీని, అవజ్ఞా అన్విత దృష్టిన్ = తిరస్కారముతోఁ గూడినచూపుతో, అతిదుర్మతికిన్ = పరమమూఢునికి, ఇహాముతన్ = ఈలోకమును, పరికింపన్ = యోచింపఁగా.

(3) శపథంబులు = ఒట్టుపెట్టుకొనుటలు, అభివాదనములు = దండములు పెట్టుటలు, సామప్రియభాషలు = తియ్యని నెయ్యపుమాటలు, మిథ్యావినయంబులు = కపటపు అణఁకువలు, దుష్టస్వభావకాపురుషులకున్ = చెడునడతఁ గలదుర్జనులకు

(4) ఇమ్ము = అనుకూలత్వము, ఘనదారు...ష్ట్రిలచేన్ - ఘన = గొప్ప, దారుణ = భీకరములైన, కర్మ = పనులనెడి, గరళ = విషముచేత, ఘూన = మీఱిన, దంష్ట్రిలచేన్ = కోఱలచేత.

(5) జడమతులై = బుద్ధిహీనులై, పాదతలమునన్ = అరికాలియందు, (అర్థాంతర న్యాసాలంకారము.)

(6) కుమతి = చెడుబుద్ధిగలవాఁడు, కుజశాఖాగ్రమునన్ = చెట్టుయొక్క కొట్టకొనకొమ్మయందు, (కుజ - వ్యు. భూమియందుఁ బుట్టినది) ప్రమత్తత్వమునన్ = ఏమఱుపాటువలన.

(7) ధృతి = ధైర్యము, వేఁడెడువానిని = తన్నుఁ గాపాడుమని ప్రార్థించినవానిని, అభ్యాగతుని = తనకడకు వచ్చినవానిని, శరణాగతున్ = శరణుచొచ్చినవానిని.

(8) నిష్కారణముగా సజ్జనులకు హింసచేయువాఁడే ఒసులకు చెడ్డవాఁడగును గాని, చెడ్డవాఁ డనువాఁడు వేఱొక్కఁడు లేడు అని తా

(9) అపజితులు = ఓడినవారు

(10) కుటిలమార్గులు = వంకరదారిని నడచువారు, కుత్సితకీలవృత్తితోడన్ = దుష్టులగు జాదగాండ్రతో.

(11) మదమలినమనస్కుఁడు = గర్వముచే జెడిన మనస్సుఁగలవాఁడై, శుద్ధికిఁ గాన, అవినయము = చెఱుపు, సమూలము = ఉన్నదానితోఁగూడ

(12) నియతదుఃఖవృత్తిన్ - ఎడతెగని వ్యసనముతోడ నుండుటచే, సమూలము = అడుగంట.

(13) ఎదలోన్ = మనస్సునందు, ఎగ్గుల్ = కీడులు, మొగిన్ = పూనికతో దుర్వినీతులకున్ = చెడ్డవానికి, అనిమిత్త ఆగమంబులు = నిమిత్తములేని రాకఁగల

(14) శౌచము = శుద్ధి, నాస్తిక్యము = దేవుఁడు లే డనుటయు, నిషిద్ధసేవనంబు - వద్దనిచెప్పినదానినిఁ గైకొనుటయు, దుష్టకష్టజనశ్రేణి పాలియుండ ఉభయలోకములకున్ బాక=నీచులగుదర్జనులసమూహము ఇహపరములకు రెంటికిఁగా చెడిపోవును.

(16) అలవడన్ = పరిచయము గలుగునట్లు, తేఁకువ = భయము, (మరియాద - ప్ర మర్యాద,) పురుషార్థమునకున్ = కార్యమునకు.

(17) మృదుభాషణములన్ = తిన్ననిమాటలచేత, ప్రసన్నతామహిమన్ = ఎక్కువ తేటదనమున, ఎల్లిదముగన్ = అలక్ష్యముగా, దురభిమానము పేర్మిన్ = ఎక్కువ చెడ్డయహంకారముచేత

(18) స్వర్గపదభ్రష్టుఁడయి = స్వర్గమునుండి జాఱినవాఁడయి, దౌర్గత్యము = నరకము (దుర్గతియని భావము.) అనర్గళసద్గతి = అడ్డులేని యుత్తమలోకము, అరుదే = ఆశ్చర్యమా.

(19) కాలంబు = ఏండ్లు, చతురులు = నేర్పుఁగలవారు, మేటఁగుల = మూఢుల, పాడి = ధర్మము.

(20) పథమునన్ = దారియందు, ఉన్మదవృత్తిన్ = అహంకారప్రవర్తనతో

(21) ఆత్మీయము = తనది, పరికింపంగన్ = యోచింపఁగా, అలుకతో = కోపముతో.

(22) ఏలినవానిని = రాజును, ఆలిని = భార్యను, (సమూలముచ [illegible]) సముచిత ఆరాధన సంశీలతన్ = వారివారికిఁ దగిన మర్యాదలు చేయుట చేతను, [illegible] నడత నడచుకొనుటచేతను, పాలసుఁడు = మూఢుఁడు.

(23) నెమ్మి = ప్రేమ, అధికత్వము = శత్రువుల హెచ్చుతక్కువలు, పొదరుదురు = పైకి దుముకుదురు, ఇమ్ము = సౌఖ్యము.

(24) (ధ్యానించుము. రూ, ఒనరించుము.) అనఘా = (అఘగుఘా, కృ.) ఉత్సేధాణా = వృషభిణి ప్రభునా.

(25) తొలంగి = విడిచి, నెట్టకలా = తప్పక (బాధింపక), ఆగ్రహావృత్తిలా = కోపముతో, జుగుప్స = అసహ్యత, అత్యాతురత అస్పదంబులు = ఎక్కువ కొందరపడుటకుఁ దావలైన, ఇద్ధవివేకవైభవా = వృద్ధినొందిన తెలివి పెంపుఁగలవాఁడా, చేఁతలు = కార్యములు, (చేత-సన్నకము, ఉదా. రాముని చేత, చేఁత- చేయుథా, కృదం.)

(26) దుష్కర్మసాధనవృత్తిలా = చెడుపనులు సాధించుటందుఁ బూనిక కలిగియుండుటచేత, సిరి = సంపద, పాయఁగలా = తొలఁగునట్లు, తీవ్ర...హృదయవ్యథ - తీవ్ర = ఓర్వరాని, ఆధి=మనోవ్యాధిచేత, నితాంత = ఎడతెగని, దుఃఖ = దిగులుపడుట, హృదయవ్యథ = మనస్సునందుఁ గలిగియుండుట, తేరక = కలిగింపక (ముగ్ధపదంబగునప్పుడుఁ తెచ్చు ధాతువునకు తే తేఁలగు= ఆదేశమతముచేత "తేరక" అని యయిమ్మెను, "ఉన్నే" - ఉండునే అనుదాని సంగ్రహరూపము)

(27) తెగడుకా = నిందయు, మది = మనస్సు, కలఁగదే= కలవరమొందదా.

(28) సద్వ్యాపారము = మంచిప్రయత్నము, ఒండొకచూపునకా = లక్ష్యపెట్టని దృష్టితో, విశుద్ధముగ = గొప్పస్థానముగా.

(29) మూఢతము = బొత్తిగాఁ దెలియని, ప్రౌఢతమ= ఎక్కువనేర్పుఁగల, సుఖులు = సౌఖ్యవంతులు, కొంతప్రజ్ఞ = కొంచెపాటి తెలివి, అప్రతిభలు= వికటపుటూహలుగలవారు, దుఃఖార్తులు = దుఃఖములచే నొప్పింపఁబడినవారు

(30) జనసంపూజ్యపదారవిందుఁడు = జనులచేఁ బూజచేయఁదగిన కమలము వంటి పాదములు గలవాఁడు, ఆచార్యుఁడు = గురువు, శోకించి = దుఃఖించి, కరి = ఏనుఁగు, (వృష తొండముగలది.) మేదినీభరణము = రాజ్యపాలనము, గురుద్రోహికిన్ = గురువునకు ద్రోహము చేసినవానికి.

(31) ఉత్పథవర్తులు = చెడ్డదారియం దుండువారు.

(32) హీనప్రజ్ఞుఁడు = బుద్ధిహీనుఁడు, అతులప్రజ్ఞాసానుమత్ ఆరూఢుఁడు= సాటిలేని బుద్ధియనెడి పర్వతము నెక్కినవాఁడు, దురితముల పరతికిన్ = పాపములు పోవుటకై, ఓపిక = ఓర్పు.

(33) రాగద్వేషములు = ఆశ, విరోధము, అభిమాన = అహంకారము, దర్ప = గర్వము, వేగ = తొందరపాటు, ఆలస్య = జాగు, ఆవేశము = పేరాస, మనీషిజనులు = బుద్ధిమంతులు, శ్లాఘనీయ = పొగడఁదగిన.

(34) శఠుఁడు = మూర్ఖుఁడు, కొండెయుఁడు = చాడీలుచెప్పువాఁడు, జడుఁడు = తెలివితక్కువవాఁడు, నేరనివాఁడు = నేర్పులేనివాఁడు, కృతఘ్నుఁడు = చేసినమే

లుమలుచువాఁడు, బొంకరి = కల్లలాడువాఁడు, పంద = పిఱికి, చున్నయాను = ఆస్వాదనము, అతివ్యసనత్వము = ఎక్కువ దుఃఖముఁగలిగియుండుట, భూపతికి = భూపతికి పెట్టు = కీడు.

స్త్రీ ధర్మములు.

(1) సాధ్వులకుఁ = పతివ్రతలకును, తక్క = పిక్కాలి, ఏమంతకుంజా పత్యము, పతుల = భర్తలె, దూవే = సుమా.

(2) గృహమేధిఫలంబు=గృహస్థాశ్రమఫలమును, దాఁతుఁడు=ఓర్పుగలవాఁడు,

(3) ధర్మార్థకామసాధన కు=త్రివర్గమును సంపాదించుటకు, ఉపకరణములు ఉపాయము = పనిముట్టు, గృహనీతివిద్యకు= గృహస్థ సంబంధ ధర్మములకు విమలపాత్రీ తతికిఁ = నిర్మలమైన సమర్థనేర్పుటకు, ఆచార్యకంబు = గురుత్వ, అన్వయస్థితికిఁ = వంశము నిలుచుటకు, ఊఁత = ఆధారము, ఏకకారణము = ముఖ్యమైన సాధనము, ఉన్నత స్థిరగుణమణులకు = శాశ్వతములైన గొప్పగుణములనెడి రత్నములకు ఆకరము = గని వంటిది, సంజనకము=పుట్టించునది, ఒండ్లు= ఇతరవస్తువులు - (ఏకవచ ఒండు) ఘట్టము = కఠినసందర్భము, తీఱముల కు = అక్కరలమునదును (తీరథా, వ్య వాచార్థకము - తీరమి, బహువచ. తీఱములందు, తీరము = గట్టు) ముట్టఁబడిన = చుట్టుకొన్న, తలఁపులు = విచారములు, ఇంతులకు = భార్యలను

(5) వ్రయ్యఁబడదే = భేదింపఁబడదా, జగముచేతఁ - జనులచేత, (జగత్తు = జగము.)

(6) ఆమిషంబు=మాంసము,యువతికి=అందువానిని,హీనమతులు=బుద్ధిహీనులు.

(7) అఖిలదుఃఖశోకఆర్తునకుఁ = అనేకములగు దుఃఖములచేతను శోకముచేతను పీడింపఁబడినవానికి.

(8) నశ్యాత్మకుఁ = శ్రమపడినపురుషు, తృష = దప్పి, ధరణీతలనాథ = భూమి ఱేఁడా, ఇమ్ములఁ = సుఖముగా, పాచుఁ = తొలఁగించును

(9) దోషపుంజంబు = పెక్కుతప్పిదములు, దేహాంతరమునందు = మఱియొకజన్మమున, ధర్మరతికిఁ = పుణ్యకార్యములందు శ్రద్ధను.

(10) వాఙ్మనఃక్రియలఁ = నోటను, మనస్సునను, చేఁతలయందును, (వాక్ + మనస్ = వాఙ్మనస్, మనఃక్రియలఁ - ఇందు విభాగము చెప్పఁబడలేదు.) తద్ధితము (తత్ + హితము) = అభ్యస్తమైనదానికి, భావకాంగాఁ = యత్నించఁగా.

(11) ప్రవాసస్థితులు = దేశాంతరములందుండువారు, పుష్పగంధ దీప్తాభరణ ప్రతతికిఁ = పువ్వులు,గంధము, మెఱయుచుండు నగలు రాసులను,తద్గతములకు=అట్టి రకములం దిరలంపులతో, తదాగమంబు = అర్థక్రమకాంక్ష.

(12) చేటీకావృత్తములు = పనిపాటలు, సముత్థితంగులన్ = అన్నితెఱగులను, ద్విజ = బ్రాహ్మణులు, సుర = దేవతలు

(13) వేగఁజాముగలుగన్ = అరుణోదయమునకు జామువొద్దుండినప్పుడు, రాజ్యభార కార్యయుక్తిన్ = రాజ్యపరిపాలనమునకు సంబంధించినపనుల నాలోచించుటయందు, అబ్జనయన = కమలంబులంబోలు కన్నులవాఁడా, (అప్ - జ= నీటియందుఁ బుట్టినది)

(14) కడువంగన్ = మీఱినతర్వాత = మించిన, భామ = స్త్రీ, భాసుర=వెలుఁగొందు భూషణ=సొమ్ములు, అంబరఅన్వితి=వస్త్రములు వీనితోఁగూడిన, ధనధాన్యగౌరవము = ధనమును, ధాన్యమును, పేరిమిని, విశ్రుతసంతతియుక్ = సుగుణములచే ప్రసిద్ధికెక్కిన బిడ్డలును, సద్గతియుక్=పుణ్యలోకమును, ఒండుమెయిన్ = వేఱొకవిధముగా,

(15) అబల = ఆడుది, (బలములేనిది, నఞ్ బహు)

(16) అకృత్రిమభక్తిన్ = నిజమయినప్రేమతో, విశేషసంతతి స్థిరమతిన్ = పిల్లపాపల మిక్కిలి దృఢమైనబుద్ధితో, తదీయహితేతరవృత్తులు = ఆభర్తకు శత్రువులైనవారియందుఁ జేరికఁగలవారు, భవత్సహోజ్జనములు - నీకు మేలాడఁగోరుచు చెలికాండ్రు, త్రికోణకము = దగ్గఱఁ జేర్పకుము

(17) కులవధూజన = మంచివంశమునఁ బుట్టినవారు, నిర్మలమతులు = చక్కని బుద్ధిఁగలవారు, మగువలతోడన్ = స్త్రీలతో, దుర్విలసితవనితాభియుక్తిన్=చెడునడతలుగల స్త్రీలతోఁ జెలిమిచేసినట్లు, తరుణీ = ఓజవరాలా

(18) మూఢజన ఆదిభావముల్ = మూఁగతనము, తిమ్మిరి, మొదలగు గుణములు; మిగిలిన పూనికతో

(19) కపటకర్మములు - మోసపుఁబనులు, తత్ భావము = ఆతనితలంపు, వశవర్తిని = చెప్పినట్లు వినునది

(20) అసతీజన ఏకమిత్రత = చెడుపెతో ముఖ్యముగాఁ జెలిమిచేయుచుండుట. ఎలయఁబోకు = ప్రవేశింపకుము, పిలుచ - ఎక్కువగా, నగుట = నవ్వుట, నాకున్ కాని పలికి = నాకు వానిపేరెత్తిన సరిపడదని యర్థము.

(21) భర్తృచరణ పంకజ ఆసక్తము = పెనిమిటియొక్క కమలంబులంబోలు పాదములందుఁ జేరినది, అలరు = సంతోషించు, భర్తృసంశ్రయము - పెనిమిటిమీఁది ప్రేమ. -

(22) ప్రసాదంబునన్ = అనుగ్రహమువలన, మత్పతిభక్తికతయును = నాపెనిమిటియందలి ప్రేమవలనను

(23) వార్ధకము = ముదిమి, అంగనలకున్ = స్త్రీలకు.

(24) నాతి = స్త్రీ. అతతధర్మార్థసుఖఖ్యాతులు = విస్తారమైన ధర్మ, అర్థ, కామములును, కీర్తియు

(25) సతతంబు = ఎల్లప్పుడు, దుశ్చిత్త = చెడుమనసుఁగలది, దుర్గతి = చెడుగతి, బిసములు = తామరతూండ్లు, కష్టమునకు = చెడ్డదానికి.

(26) పతిమతము = భర్తసమ్మతి, అతివ = ఆఁడుది.

(27) నాథుఁడు = భర్త, వలచిన చవివంటకములు = కోరిన రుచిగలపదార్థములు, మెయికొని = పైకిఁబడి, ఎలమిన్ = సంతోషముతో, సైసేసి = అలంకరించికొని, హృదయము = మనసు

(28) అనవధానుఁడు = జాగ్రతలేనివాఁడు = మఱచిపోయినవాఁడు, ధర్మార్థోచితకృత్యములు = ధర్మార్థములను పురుషార్థములతోఁ గూడినపనులను, పోషితము = [illegible], తగవు = యుక్తము

(29) సవతి ఆలికిన్ = తోడిభార్యను.

(30) వస్తునికాయము = పదార్థసామగ్రి, ఇల్లడమున చొప్పునన్ = దాఁచిపెట్టుటకిచ్చినవస్తువువలె, మగుడన్ = మఱల, అకపటవృత్తిన్ = నిష్కపటమయిననడతతో.

(31) ముదము = ప్రేమ, ఆత్మజుఁడు = కొడుకు, కొంకక = సందియములేక, ఏకాంతస్థితిన్ = ఒంటిగానుండుట, ఏకాసనతన్ = ఒకతావుననే కూర్చుండుట, ప్రమద = జవ్వని.

(32) అధనుఁడు = ధనములేనివాఁడు, రూపసి = అందగాఁడు, ఒప్పనివాఁడు = అందములేనివాఁడు, మూఢభావుండు = బుద్ధిలేనివాఁడు, వివేకి = జ్ఞానవంతుఁడు, అనుగతరోగుఁడు = ఎడతెగని రోగములుగలవాఁడు, కామధ్వంసి = మన్మథునిశత్రువు.

(33) బలి = దేవతలకు నివేదన, భిక్షము = యాచించినవారికి బిచ్చము, కడపక = పొమ్మనక, దేవపితృపూజనములన్ = దేవతలకు పితరులకు పూజలుసేయుటచేత, ఒప్పిదము = మంచిది

(34) సత్పరాయణము = మంచిగతి, దివి = స్వర్గము, (ద్యోశబ్దవికృతి)

(36) తా స్త్రీ సంతోషపడునట్లు నడచుకొనవలయును. కోరికలేని పురుషాధముఁడీలోకమున నిందయు పరలోకమున యమునిభటులు పెట్టుబాధలను పొందును

(37) పక్కంబు = తోడు, (పక్షము — ప్ర) చెలియన్ = స్నేహితురాలును.

ధర్మము. [Duty.]

(1) ధర్మజ్ఞులు = ధర్మము నెఱిఁగినవారు, ధర్మువునకు = న్యాయమునకు (ధర్మువు - రూ, ధర్మము.)

(2) కులధర్మము = కులపద్ధతి, మాన్యులు = పూజసేయఁదగిన పెద్దలు, సైతము = ఒప్పు, అఖిలభావములందున్ = అన్నివేళలందును.

(4) మదిమఱపునన్ = తెలివి మఱుపువలన, (ఒకఁడొకపాపము తెలియక చేసి, పిదపఁ దానాపని చేసినందుకై వగచుటచేత నాపాపములో సగము, ఇఁకమీఁదనట్లు తాను చేయనట్లు తెలివి తెచ్చుకొనుటచే సగమును బోవునని తా.) మలఁపున్ = పోఁగొట్టుకొనును, అఘమున్ = పాపమును.

(5) శిష్టఆచారక్రమము = పెద్దలయొక్క నడతలరీతి. వాటంబు = వీలు, తావలములు = ఉనికిపట్టులు

(6) వేదవిహితములు = వేదములందుఁ జెప్పఁబడినవి, శాస్త్రవిహితములు = శాస్త్రములందుఁ జెప్పఁబడినవి, శిష్టచరితములు = పెద్దలకథలు.

(7) భూతహితంబుగాన్ = జంతువులకు మేలుగలుగునట్లు, తత్ భూతభయ ఆస్పదంబు = ఆభూతములు భయపడుటకుఁ గారణమగు, ప్రాణాతురదైవదశన్ = ప్రాణముపోవునంత యాపదయందు, పరిణయములయందున్ = వివాహములయందు, సత్యాతిశయంబు = అ = సత్యమునకంటె మించినది, మహాత్మక = గొప్పస్వభావముఁ గలవాఁడా, ధర్మసూక్ష్మముల్ = సూక్ష్మములైన ధర్మములు.

(8) యుధిష్ఠిరుఁడు = ధర్మరాజు (యుధిష్ఠిరుఁడు - వ్యు. యుద్ధమునందు నిలుకడఁగలవాఁడు) ఒడఁబడఁడు = ఒప్పుకొనఁడు, ఉచితగతిన్ = న్యాయమార్గమున.

(9) దయము = రాశి, పాడి = న్యాయము, వలను = ప్రక్క, శ్రుతులు = వేదములు, పాడికలిమియందు = న్యాయముండినపుడె.

(11) కర్జములు = కార్యములు = చేయఁదగినవి, ఏపునన్ = సంతోషముతో పరిణతిన్ = ముగింపును

(12) నీతిపథంబునన్ = న్యాయమార్గముచేత, ఉత్తమభంగి = మేలైనమార్గము, శౌర్యసంజాతములు = పరాక్రమమువలనఁ గలిగినవి అస్ఖలితములు = తప్పనివైన, భారవహజీవనముల్ = కూలివానిబ్రతుకులు, కనిష్ఠముల్ = నీచములు, ధరణీవర = భూపతీ.

(13) ఓజ = విధము, ఉత్తమసత్త్వులు = మేటిబలిమిఁగలవారు, నిషిద్ధము = అయుక్తము, నిస్తేజపుఁగూటికిన్ = మానములేని పొట్టకూటికై.

(15) శక్తికిఁదగిన వేషము, ఆత్మస్తుతి చేయకుంట, ఆపదవచ్చినను ఇతరులను దూషింపకుండుట, ఎంతసాగకున్నను న్యాయమార్గముఁ దప్పకుండుట, దానముచేసి విచారపడకుండుట, యివియుంచిపేరు తెచ్చును అని తా.

(16) సమరము = యుద్ధము, అపావృత స్వర్గద్వారము = తెఱవఁబడిన స్వర్గపట్టణపు వాఁకిలి, (కయ్యము - ప్ర. కలహము = యుద్ధము)

(17) కలఁక ఉడిపి = విచారముమాని, నిర్మలధర్మోదాత్తము = లోపములేని నడవడులచే గొప్పది, ఎవ్వలన్ = ఏవైపున.

(19) ధర్మఅర్థకామములను మూఁడు పురుషార్థములలో అర్థసంపాదనము, మానుభవములందు మాత్రము మనసుఁజొప్పించి, ధర్మమును మఱవఁగూడదు. ఏతోసము

యములం జేయుపురుషార్థములను గమనింపవలెనో అది యెఱిఁగి యాయాసమయములందు వానివాని గమనింపవలయునని తా.

(20) పేర్మి = గౌరవము, నింద = దూఱు, రాఁగ = రాఁగా, అచ్ఛేద్యోత్సాహా = తొలఁగింపరాని యుత్సాహముఁ గలవాఁడా.

(21) జననజరామరణగ్రాహ నిబిడకాలాబ్ధినిమగ్నము = పుట్టుట, ముదిమి, గిట్టుట, యనెడి మొసళ్ళచే దట్టమైన కాలమనెడి సముద్రమునందు మునిఁగిన, భూపవరేణ్యా = రాజశ్రేష్ఠుఁడా,

(22) మానవులకుఁ దమతమ కులధర్మము నింద్యమయినను ఆచరించుట శ్రేయస్కరము, గౌరవకరముగా నున్నను బరధర్మము నాచరించుట మేలుగాదని తా.

(23) త్రివర్గము = ధర్మార్థకామములు, తన్ప్రాపు - అ = దానితోడుపాటు, ఘోటకము = గుఱ్ఱము, వాగె = కళ్ళెము, దంతికిన్ = ఏనుఁగునకు, అంకుశము = బల్లెము.

(24) తరణి = సూర్యుఁడు, పొడిచి = ఉదయించి, తిమిరము = చీఁకటి, కల్మషము = పాపము, ధర్మమార్గస్ఫురణంబునన్ = న్యాయమార్గమునందుఁ బ్రవర్తించుటచేత

(25) ప్రజ = శిశువు, ప్రజ = జనులు. తమకి = మోహముఁగలవాఁడు, (ఉపమాలంకారము)

(26) కొండెములు వినక, తాను స్వయముగా చూచినయెడల దుష్టులు తప్పిదములను చేయుచుండగా నట్టివారిధనమును దీసి సత్పురుషుల కిచ్చుట న్యాయమే కాని, అన్యాయము కాదని తా

(27) అలసులు = మందులు, ధనహీనులు = డబ్బులేనివారు, సొలసి = వెనుదీసి, వినమ్రత = సోమరితనము, అఘంబుపరతన్ = పాపము ప్రధానముగాఁ గలిగియుండుటతో (పాపలోకమునకు)

(23) దోహనము = కోరికనిచ్చునది

(29) రేపకడ = ప్రాతఃకాలము, మాపు = రాత్రి, ఆసక్తి = తగులు, - ఉదయకాలము ద్రవ్యార్జనమును (అర్థమును,) పగలెల్ల ధర్మవిచారమును, రాత్రులందుఁ గామసుఖంబును గోరవలెను

ఆచారము.

(1) అనఘ = పాపములు లేనివాఁడా, ఆచారము - పెద్దలనడవడి, పెంచున్ = వృద్ధిచెందించును, శ్రీయు = సంపదయు, దురాచారుఁడు = నడవడి తప్పినవాఁడు, అఖిలభూతంబులు = అన్నిజంతువులు, అభిభవించున్ = అవమానపఱచును.

(2) యశంబు = కీర్తి, పెంపొందించున్ = వృద్ధిపఱచును. (యశము — రూ. యశసు, యశస్సు, లక్ష్మి = వికృ. లచ్చి) ధర్మము = పుణ్యము.

శాంతము, ఓర్పు.

(1) అనుపమనియమ అన్వితులు = సాటిలేని నియమములతోఁ గూడినవారు అనూన దక్షిణలన్ = సాటిలేని దక్షిణలను, క్రతుసహస్రంబులు = వేయియజ్ఞములు అక్రోధనుఁడు = కోపము లేనివాఁడు.

(2) బన్నము పడి = అవమానపడక.

(3) ప్రమత్తు సంపద = ఒడలిమీఁదిప్రజ్ఞ లేనివానికల్మి. ధర్మబాహ్య= నీతిని విడిచిన, భిన్నకుంభమునన్ = పగిలిన కుండయందు

(5) తేజము = కోపము, సంతతక్షముఁడు= ఎపుడుతెగని ఓర్పుఁగలవాఁడు సంతతతేజుఁడు – విడువని కోపముఁగలవాఁడు

(7) వినుత...బులన్=పొగడఁదగిన పెద్దలయాచారపద్ధతులను, ప్రజ్ఞాహర్మ్యశిఖరారూఢుఁడయి = తెలివియను మేడ నెక్కినవాఁడై, పటు...మగ్నుంబు– ఎక్కువైన [illegible]యను బురదనీటియందు మునిఁగినవాఁడై, పీఁకన్= ఉత్సాహముతో

(9) చాలమి = చేతరానితనము.

(14) కందంగన్ = విచారపడఁగా, భవ్యవిధము = మంచియేర్పాటు.

(15) అమర్షము = ఓర్వలేని తనము, మదభావము=అహంకారము, ఉత్కర్ష అపకర్ష చింతలు = ఎచ్చుతక్కువలంగూర్చిన విచారములు, ఆర్షసమాచారమునన్= ఋషులనడతలయందు, నిరస్తగుణంబులు = ఉపయోగింబులేనివి (అనఁగా ఋషులు వానిని లెక్కపెట్టరు అని భావము)

(17) జాడ్యము = మోటుతనము, ఆలస్యము=సోమరితనము, దోషాలోచనయు = నిందమోపుటయు.

(18) సుయజమానత్వ ఆపాదకుఁడు ఐనను= గొప్పయాగములొనర్చిన సోమయాజియను పేరుఁగలవాఁడయినను, బ్రాహ్మణతాదశ = బ్రాహ్మణత్వము

(19) పరవి = వ్యాపించి, ఖరము = పదును.

(20) మహిత...నులై - మహిత = గొప్ప, వ్రత=నియమములచేత, సంజనిత= పుట్టిన, పరిజ్ఞాన = తెలివిచేత, నిరంజనులై= ఆశను విడిచినవారయి.

(23) ఆర్జవము=కపటములేకుండుటను.

(24) దోఁచికొనున్ = అపహరించును.

(25) దరహాసము = చిఱునవ్వు

(27) అలోలుపత = ఆశలేకుండుట

(28) తోయజపత్రనిభాక్షి = తామరపువ్వుల రేకులంబోలు కన్నులదానా.

(29) మానసోద్యత్ప్రతి= కోరియాడఁదగిన నియమముల మహిత తపోధనవంతులు = గొప్పదైన తపస్సనెడి ధనముఁగలవారు.

(30) గాఢపరిపాకము = పూర్ణఫలము, చిత్సుఖ ఆత్మకొ అక్షరముపైకి = జ్ఞానరూపమగు నక్షరమగు (ఓం) అను దానియందు, ఘోరతరజాలముక్షరమునకు [illegible] జంతుసమూహములయొక్క దేహనాశమును, వివేకితాపరిణతికి = జ్ఞానము కలుగుటచేత, అనపాయ = కీడులేని, పొల్లలకు = విడువఁదగినవి నిని, పారంపుకొను చేరక వియోగము తి = తెలివిలేని తనము.

(31) దీర్ఘవైరవృత్తి = చాలకాలము కోపముతోనుండుట, ద్రోహచింతనము = ఒకనికి ద్రోహము తలఁచుట, అనుబద్ధసంపదాప్తి = ఎడతెగని కలిమి నొందుట.

(33) నియంత్రితములు = కట్టఁబడినవి, మోక్షకాంక్షికి = మోక్షము గోరువానికి

—— * ——

భూతదయ - **Kindness**.

1. ఒరులనొప్పికిక్ = ఇతరులబాధకు, ఓడక = వెనుదీయక, ఉరతాపము = కష్టమును, అధర్మము = అన్యాయము.

3 తరుమూలఫలశాకనిపీడనము = చెట్లు, దుంపలు, పండ్లు, కూరగాయలు వీనిని కోయుట.

4. కమలగర్భుఁడు = బ్రహ్మ, జగద్ధితముగ = లోకమునకు మేలగునట్లు

5. యుగళము = జంట.

6. దంతిపదములోన్ = ఏనుఁగుపాదములోపల, కర్మసంత్యాగి = కర్మములఁ బాసినవానికి.

11. ప్రాణివధ అభిరతి = ప్రాణులఁ జంపుటయందు దాశను.

12. ఇజ్యా = యాగములు, నిష్ఠ = ధ్యానము.

13. నెలవు = తావు.

19 వాఙ్మనసమయఖు = వాక్కు మనస్సురూపమయిన, అవ్యయ = నాశములేని.

—— 808 ——

సత్యము

1 హితము = మేలొనరించునది, పథ్యము = న్యాయ్యమైనది, తథ్యము = నిక్కమైనది

2 నుతజలపూరితంబులు = కొనియాడఁదగిన నీటితోఁ గూడినవి. సూనృతవ్రతి = ఎదటివానికిఁ బ్రియముగనుండునట్లు సత్యమును మాటాడువాఁడు. క్రతు = జన్నము, సూనృతము = నిక్కమును ప్రియమును నైనది.

3. గొర్రకంబున [illegible] = ఎక్కువ బరువుచేత, [illegible]

4. [illegible] సర్వతీర్థ. అభిషవనము [illegible] సర్వవేదసమధిగమము = అన్ని వేదములను జక్కఁగా నెఱుఁగుట.

5. స్వర్గారోహణ సోపానము = స్వర్గమెక్కుటకైన మెట్టు, ధీరమతియుక్తిఁ జేసి = తెలివిఁగల బుద్ధియోచనలో.

6 మున్నీటికిన్ = సముద్రమున, (సత్యమువలెంబె మించిన యుత్తమగుణము వేఱొక్కటి లేదనిభా.)

7. శ్రుతిపఠనమునకున్ = వేదము చదువుటకు, అర్థప్రతిబోధమునకున్ = అర్థముఁ దెలిసికొనుటకు.

8. వాజిమేధముల్ - అశ్వమేధయాగములు, తులన్ = త్రాసునందు, సత్యమున్న తట్టె బరువుగానుండునని భా.

9. వితతమహిమము - ఎక్కువమహిమఁ గలది

10. కామక్రోధసమావేశము = కోరికలు, కోపమునను వానియొక్క పూనిక, అనవరతంబున్ = ఎల్లప్పుడును, పృథభావాకలమునన్ = నిశ్చలమైన తలంపుఁజేసికొనుటచేత, యోగపరినిష్ఠ ఆత్ములు - తపస్సునం దుండుటయే స్వభావముగాఁ గలవారు.

11. సమత = పక్షపాతములేకుండుట, తితిక్ష = ఓర్పు, అమత్సరము=పగలేకుండుట, త్యజన = (కోరికలను) విడుచుట

18. అనృతముచేత - కల్లచేత, సంపిహితము = కప్పఁబడినది.

——*——

సత్యసంధత (ఆడినమాటఁ దప్పకుండుట)

1. అంధకారమగ్నులు - అజ్ఞాన మనెడి చీఁకటియందు మునిఁగినవారు.

2. ఉత్తమప్రతిభులు = మేటిబుద్ధిఁగలవారు.

3. మొదట నిష్టముగానిదైనను, కొనను మిక్కిలి మేలుఁజేయునట్టి మాటను మొగమోటముపెట్టక మాటాడువాఁడే రాజునకుఁ గావలసినవాఁడు.

——*——

చెలిమి - (**Friendship.**)

1. తత్త్వవిదుఁడు = వేదాంతి, భీరు = పిఱికి, వరూథితో = బలవంతునితో, సఖ్యము = చెలిమి.

3. పరహిత ఫలవంతులు = ఇతరులకు మేలుచేయుటయే ఫలముగాఁగలవారు, సుస్థిరమూలాన్వితులు = మిక్కిలి స్థిరమయిన కారణముతోఁ గూడినవారు, ద్రుమములు = చెట్లు, పరస్పర సంశ్రయము = ఒకరినొకరు ఆశ్రయించుట.

4. కోవిద కవర్ణ పలికినను = మాటలు విశేషముగాఁ జెప్పినను.

6. సంగత్యమగతులు = సంబంధముకలన వచ్చునవి.

7. ఆముష్మికములు = పరలోక సుఖములు, ప్రాజ్ఞుల్ = పండితులు.

8. [illegible] = [illegible] లోఁబడినవాఁడు, ఎల్లప్పుడు [illegible] = సంతోషము గలుగునట్లు, పాత్రునకు = స్నేహితునకు.

దానము [Gift]

1. పాత్రినవగా = తగినవానికి, అర్థులకు = బిచ్చగాండ్రను.

2. అనుగతిను = వెంబడించునది.

3. కృతము = ఉపకారము, అగ్గలముగను = హెచ్చుగా, కృతబుద్ధులకు = నేర్చినవారికి.

7. మోహాగ్రంబు = ఆశలనెడియలలు.

11. పునుకకు = తలపెట్టియుండు, ఉక్కృతత్తిక = ఉక్కృతోలతోఁ జేసిన సూచియుండు.

12. షండనరులకు = నపుంసకులకు.

13. మత్సరలబ్ధుఁడు = కోపముచే మ్రింగఁబడినవాఁడు, ఆతిథ్యము = అతిథులకుఁ బూజ.

18. తెవులులు = రోగములు, దగ్గఘుల్ = పడుసులు, త్రైశకోటిక = యాచకులగుంపు, బాంధవ...ద్వాహనము = దిక్కులేక పడియున్న పీనుఁగునుగాల్చివేయుట.

22 నిజదారపరులు = తమపత్నులందే క్రీడించువారు, సంతతయజనపరులు = నిత్య యాగములు చేయువారు, హంతలు = అడఁచువారు.

23. కేఁకుట చావు = ఒకరినడుగుట మృత్యువుకంటె కష్టము, వేడఁగాఁబడుట = అడిగించుకొనఁబడుట.

26. అజుఁడు = బ్రహ్మ, అన్నహాని - కూడుఁ దినకుండుట.

27. మణిమయ ఆవాసశయ్య ఆసనములు = రత్నములు చెక్కిన తొడవులు, ఇండ్లు, పాన్పులు, సింహాసనములు, హృద్యమాల్య లేపనములు = మనోహరములగు పుష్పహారములు. గంధములు, మహనీయ మహిళానుభవముల = కొనియాడఁదగిన స్త్రీలతోడి యనుభవమును.

28. అంక = అడ్డగింపు, జలాశయమునకు = మడుగునందు, వేసవి = ఎండకాలము.

30. ప్రభూత = విస్తారమయిన, పరిశుద్ధిశోభిత ఆర్జనమునకు = న్యాయముచేఁ జేసిన ధనసంపాదనముచే.

ఐకమత్యము

1. మధువును = తేనెను, మధుకరములను = తుమ్మెదలగుంపు.

4. అలమికొని = కూడుకొని, పోషు = పోషించుట, పాత్రు = సహాయము, ఎలమితలిమిక = హెచ్చుసంతోషమును, జ్ఞాతులు = దాయాదులు, నెమ్మికి = ప్రేమతో, పట్టు = చోటు.

5. కేలనికి = యుద్ధమునకు, ఎల్లిదము = చులకదనము, పట్టిపోదురు = గెలింతురు.

7. తగవు = విరోధము, పోలదో = తగదా.

శీలము.

1. వృత్తవంతుఁడు = మంచినడవడిఁ గలవాఁడు.

3. పండితమాని = తాను పండితుఁ డని గర్వించినవాఁడు కోలుపుచ్చు = తిరస్కరించు.

6 ఉదిలఁగొనక = దుఃఖము నొందక.

7 విభవు = గర్విష్ఠుఁడు, నగములు = చెట్లు (వ్యు. నడువనివి) శతపత్రయుంబు = నీరుప్రబ్బలిగలగుంపు, ఎనగొనక = కలయొక్కుడు. పురాస్థితిన = మునుపటి తీరునంగే

——:(*):——

ఆశ.

1. స్నేహాబ్ధినిమగ్నుఁడు - ఆశయనెడి సముద్రమున మునిఁగినవాఁడు, అధృతిక = ధైర్యములేని, అహతుఁడు = కొట్టఁబడినవాఁడు, శోకతాపవిమోహి = విచారమువలనఁ గలిగిన తాపముచేత మైమఱచినవాఁడు, రాగాదులు = కోరికలు మొదలగునవి

2. ఆస్పదము = ఉనికిపట్టు, తృష్ణ = ఆశను, దురితక్రియానుబంధంబులకు = పాపంపుఁ బనుల సంబంధములకు

3 చదలన్ = ఆకాశమునందు, ఆమిషము = మాంసము, (నానా భోగ్యవస్తువు) తిరిరి = పూని.

4. మాయావిమోహావహము = మాయను, అవివేకమును గలిగించునది అపార్థీకృతజన్ముఁడు = వ్యర్థముగాఁ జేయఁబడిన జన్మముఁగలవాఁడు, పరమార్థము = నిజము.

5. ఘోరవిషయాభిలాషము = మనోహరములగు వస్తువులయందలి కోరిక, దుర్వారవికారము = అటంకములేని వికారమును, నిజఇంద్రియములు = తనజ్ఞానకర్మేంద్రియములు, అవశ్యములు = లోఁబడని వనివి.

6. వాంఛ = కోరిక, సుకృతమార్గము పొంతను = పుణ్యమార్గము వైపునకు, లోభమోహానిరతబుద్ధులు = ఆశ, అజ్ఞానము నను రెంటియందు చక్కఁగా నాటిన బుద్ధిఁగలవారు, ఇప్పటి = ఈలోకమునందలి.

7. నిర్భర నరకకృశానుశిఖలన్ = సందులేని నరక మనెడి యగ్నియొక్క జ్వాలలందు, మీఁదన్ = మృతినొందిన తర్వాత.

8. పరిత్యాగశీలునకు = అన్నిటిని విడిచిన స్వభావముఁగలవానికి

10. చదురు = నేర్పు (ప్రా. చాతుర్యము) ఆతురులై = ఆశఁగలవారై, ఒక్కని తృష్ణన్ = పొందఁదగని ఆశను

11. దప్పరంపుఁబోటు అయిన చతిన్ = అపాయకరమైన చోటగు కొండపేటునందు, (దప్పరము + పోటు = దప్పరంపుఁ బోటు)

13. స్రోతోవేగము = ప్రవాహముయొక్క వడి, వీతబలున్ = బలములేనివానిని, విషయములు = ఇంద్రియములు, చేతోబలసంభృత యోగాతిశయుఁడు = మనోబలముతో నిండిన ధ్యాననిష్ఠఁగలవాఁడు, అంచితచరిత్రా = జనులచేఁ గొనియాడఁబడిన నడవడిఁగలవాఁడా

14 జరానుబంధము - ముదిమివచ్చుట, కనుంగవ = రెండుకన్నులు, సుఖార్థులు = సుఖములను గోరువారు

16. మూఢు లెంతిప్రయత్నముచేసియుఁ బండితులమార్గముఁ దెలియఁజాలరు

17. మెయి = దేహము, జరాదివ్యథలన్ = ముదిమి మొదలగు దుఃఖములచేత.

కామము, మోహము.

1. ఇంతులగోష్ఠిన్ = స్త్రీలనడుమ, అభిభూతుఁడు = కొట్టఁబడినవాఁడు, ఉడివింపఁగన్ = అడఁచుటకు.

2. అలయింటకున్ = సంతపించుటకు.

3. మ్రుచ్చులవేచువాఁడు = దొంగిలించుటకు వేచియుండువాఁడు, కుందుదురు = దుఃఖము నొందుదురు

4 సవ్యసాచి = అర్జునుఁడు(వ్యు. ఇరుచేతులతోను బాణప్రయోగంబు సేయువాఁడు)

5. కృతప్రజ్ఞునిన్ = పండితుని, ధర్మరతున్ = న్యాయమార్గమునందు శ్రద్ధఁగలవానిని, సురతటినీసుతున్ = గంగాపుత్రుఁడయిన భీష్ముని, (సురతటినీ- వ్యు. వేల్పుటేఱు.

6. పాంసుకేళి = దుమ్మునఁ దాచుకొనుట, నర్మిలిన్ = ప్రేమతో.

8. యౌవనమునన్ = ప్రాయమునందు, విషయపరత్వావేశము = ఇంద్రియగోచర పదార్థములే ప్రధానముగాఁ గల్గియుండుటందలి యభిమానము, అలఁపఁగన్ = శ్రమపడునట్లు, తావలము = ఉనికిపట్టు, నిందితప్రక్రియలన్ = చెడుకార్యములచేత.

9. వేఁకయున్ = ఉత్సాహమును, దుర్బుద్ధి = చెడుబుద్ధి, వ్రగ్గి = నొచ్చి, దోషోద్ధతిన్ = వాత, పిత్త, కఫంబులబలిమిచేత, రుజలు = రోగములు, ఆ భవమున్ = ఆజన్మమును

10. మాంసశోణిత అస్థిమయశరీరంబులన్ = మాంసము, రక్తము, ఎముకలు వీనిచే నిండిన దేహములను, కృపణజనులు = నీచులు, నిక్కువంబు = నిజము.

11. సత్త్వంబు = బలము, తురగచయము = గుఱ్ఱములగుంపు, జవపర్గములు = గోఁగునారతోఁ జేనిసపర్గములు

12. అనుచరతన్ = వెంబడించి, సంసృతిపరుఁడు = సంసారము ప్రధానముగాఁ గలవాఁడు, అవశభావవ్యాప్తిన్ = స్వాధీనము గానట్టితలఁపులు వ్యాపించుటచేత = కోర్కలు తమంతటఁ బుట్టుటచేత.

13 విమలవివేక ఔషధమునన్ = నిర్మలమైన జ్ఞానమనెడి మందుచేతను, (వివేక + ఔషధము = వివేకౌషధము వృద్ధిసంధి.)

14. బంధనము = ఉరి, అభ్రపటలము = మేఘముల సమూహము, అమృతకిరణ పూర్ణమండలముఁ బోలెన్ = చల్లనికిరణములుగల పున్నమచంద్రునింబోలె.

15. అశ్మశానగమనులు = శ్మశానమువఱకు వెంబడించివచ్చువారు, జ్ఞాతిజనము = దాయాదులు, మమత = మోహమును, (తనవారనుటను.) అజ్ఞుఁడు=మూఢుఁడు.

16. పుత్రదార బంధుమిత్రసక్తుఁడు = బిడ్డలు భార్య చుట్టములు చెలికాండ్రు వీరియం దాసక్తిఁగలవాఁడు, రొంపిన్ = బురదయందు, వాగురాజాల సంపతితమృగ ఝషములభంగిన్ = వలయందుఁ జిక్కిన మృగమత్స్యములవలె

19. అలముద(వు)=చుట్టుకొందువు. [లిఙ్ (ధాతు)లోట్టుల (తద్ధర్మార్థకముల) వకారంబునకు లోపంబగు - ఉదా, అలముదువు - వకారము లోపింపఁగా - అలముదు, అనియయ్యెను.] అగాధరసాతలభంగిన్ = లోతైన పాతాళలోకమువలె.

21. షోడశఅంశము = పదునాఱవభాగము, కరణిన్ = వలె.

22. సుందరులయెడన్ = స్త్రీలయందు, సుదతుల్ = స్త్రీలు - (వ్యు. చక్కని దంతములు గలవారు)

కోపము.

1. అణిమాదులు = అణిమ (చిన్నదియగుట)యనునీ మొదలగుగుణములు, (1. అణిమ = చిన్నదియగుట. 2 మహిమ=గొప్పదగుట. 3. గరిమ=బరువుఁగలదగుట. 4 లఘిమ = తేలికయినదగుట. 5 ప్రాప్తి = కోరినదిపొందుట. 6. ప్రాకామ్యము = విస్తారముగానుండుట. 7. ఈశిత్వము = ప్రభువగుట 8. వశిత్వము = జితేంద్రియుఁడగుట. ఇవియెనిమిదియు నష్టసిద్ధులనఁబడును) చన్నె - రూ, చనునే.

2. ఎరియించుచుండుదురు = మండునట్లు చేయుదురు, అంతరంగము = మనస్సు, అయ్యుభయంబున్ - ఆ కామక్రోధము లను రెంటిని.

4. ధీమహిత = బుద్ధిచేఁ బ్రసిద్ధికెక్కినవాఁడా, సతతక్షేమంకరమైనపథము = ఎల్లప్పుడు మే లొనరించెడిదారి, కృతబుద్ధులకున్ = పండితులకు.

5. మాటు = విధము, గీర్ణవైరవృత్తి = పెద్దకాలము పగతోనుండుట.

6. పగ = శత్రుత్వ, పగ=విరోధము, మేలిమి=సౌఖ్యంబు, ధ్రువంబు=నిక్కము.

7. కడవన్ - కన్ = మించి, పసరమున్ = గోవును, అడిచినన్ = చంపినట్లయిన, పెయ్యన్ = అవును, (బహులుకు మాఱుబహులు చేయవలయునాయనుట.)

8. పెంపఱన్ = నాశముగలుగునట్లు.

12. సత్తంబులు = జూదములు, తలవుమా = విచారింపుమా.

13. అపగతములు = నశించినవి, అంతకుఁడు = యముఁడు.

14. విద్యాపరిణతికిన్ = ఎక్కువవిద్యకు, అసహ్యపడు = ఏసుగుకొనువాఁడు, తెవులు = రోగము, వేదనన్ = బాధను.

పగతునితోడి చెలిమి.

1 వికచముఖుఁడు = చిరునవ్వుమోముఁగలవాఁడు ఎద = మనస్సున.

2. తోడుకొని = సహాయులనుగాఁగొని, అహీనరాజ్యమున్ = విస్తారమైనదేశమును, ఎలర్పన్ = హెచ్చునట్లు, సౌఖ్య...కాయుఁడై - సౌఖ్య= సుఖముచేత, సమృద్ధి = కలిమిచేత, తోషిత= సంతోషపెట్టఁబడిన, జ్ఞాతి=దాయాదులయొక్క నికాయుఁడై = గుంపుఁగలవాఁడై (దాయాదులను సుఖసంపద లొసఁగి సంతోషముపెట్టినవాఁడై) అజస్రము = ఎల్లప్పుడు, సర్ప...నిలయంబునన్ = పామున్నయింటిలో.

3. వేర్పడి=విరోధించి, నీతివిదులతెరువు = న్యాయము నెఱిఁగినవారినడవడి.

4. కార్యముపొంటెన్ = పనిని గూర్చి, వాతికిన్=నోటికి. (ప్రథ. ఏ, వాయి.)

5. వలను=ఉపాయము (నానా, దిక్కు.) కెడచున్ - అనఁగాన్ = పోవునని, ఒలయున్ = కలుగును.

6. తన్నునమ్మనివానిని నమ్మకయుండుట, యోగ్యులైనను హెచ్చుగానమ్మక; తన్ను ఇతరులు నమ్మునట్లుండి, తానుమాత్రి మొదల నమ్మకుండవలయునని తా.

7. ఒకరిసొమ్ము నొకఁడాక్రమించుకొనను, దాయాదులుఁగను, ఒకనిమాటకు బదులుమాటచెప్పుచు వాదులాడినను, స్త్రీలమూలమునను, ఒకరికొకప్పుడు కీడుచేసినను ఈ యైదుకారణములచేతను విరోధము వచ్చునని తా.

9. తల్లిదండ్రులనైనను, తోఁబుట్టువులనైనను, బిడ్డలనైనను, విరోధులను నమ్మరాదు అని తా

10. సముద్రమున బడబాగ్నియున్నట్లు పైకిచల్లనివారుగఁగనిపించు శత్రువుల మనసునఁ బగ యడఁగియుండును గుబ్బతిలున్= మండుచుండును.

చింత.

1. వగన్ = విచారముచేత, అలుక= చెడును, మతితప్పన్ = తెలివితగ్గిపోవును.

2. వెవ్వగన్ = ఎక్కువవిచారముచేత (వెఱ + వగ = వెవ్వగ.)

4. చింతాపరత్వమునన్ = వ్యసనమేప్రధానముగఁ గలిగియుండుటచే, దుఃఖ ఆక్రాంతత్వము= వ్యసనములకు లోఁబడియుండుట, ఉర్వీశ్వర=పుడమిఱేఁడా, ఆర్యాత్ముఁడు = మంచిస్వభావముఁ గలవాఁడు, అంతఃపరితాపము = లోని వ్యసనము.

7. తనదేహపెరుగు తెచ్చుకొన్నసొమ్ము. తనకు జన్మాంతరము లేకుండుట నిశ్చయమా యని తలఁచి పండితులు శోకంబు నొందరని తా.